


VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 20 విశాఖపట్నం, 23 అక్టోబరు 2023 సోమవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

రాష్ట్రంలోని ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని జల్లెడ పట్టి ప్రతి ఇంటి గడపవద్దనే ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, ఒక్క రూపాయి కూడా భారం లేకుండా నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా..

# జగనన్న ఆరోగ్య సురక్ష

1. ఉచితంగా వైద్య పరీక్షలు
2. ఉచితంగా స్పెషలిస్ట్ వైద్య సేవలు
3. ఉచితంగా మందులు
4. ఉచితంగా కంటి పరీక్షలు, కళ్లద్దాలు
5. డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరాపై అవగాహన-అవసరమైన వారికి అనుసంధానం

## ప్రివెంటివ్ హెల్త్ కేర్‌లో నూతన అధ్యాయం

రాష్ట్ర వ్యాప్తంగా 45 రోజులపాటు నిర్వహించే "జగనన్న ఆరోగ్య సురక్ష" క్యాంపులను 29 సెప్టెంబర్, 2023న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, తాడేపల్లి నుండి లాంఛనంగా ప్రారంభించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి.. .. 45 రోజుల వ్యవధిలో 5,000 మందికి పైగా డాక్టర్లతో 1.67 కోట్ల కుటుంబాలను కవర్ చేస్తూ, 14 రకాల డయాగ్నస్టిక్ కిట్స్, 172 రకాల మందులతో 10,574 ఉచిత ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహించనున్న జగనన్న ప్రభుత్వం..

దేశంలో ఎక్కడా లేని విధంగా.. ప్రతి ఇంటికి వెళ్లి మరీ ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడం.. ఉచితంగా వైద్య పరీక్షలు - హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు - మందులు - ఉచితంగా కళ్లద్దాలు, హెల్త్ ప్రొఫైల్ మ్యాపింగ్‌తో పాటు "డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ", "ఆరోగ్య ఆసరా" పై అవగాహన, అవసరమైతే ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు పంపడం లాంటి జాగ్రత్తలతో పాటు వారు పూర్తి ఆరోగ్యవంతులయ్యేంతవరకు వారిని చేయి పట్టుకుని నడిపించే వినూత్న కార్యక్రమం "జగనన్న ఆరోగ్య సురక్ష."



సెప్టెంబర్ 15 నుండి ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తూ, ఇప్పటికే ప్రాథమిక పరీక్షలతో ఆరోగ్య సమస్యలను గుర్తిస్తున్న జగనన్న ప్రభుత్వం.. నవంబర్ 15 వరకు 10,032 వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్స్ , 542 అర్బన్ హెల్త్ క్లినిక్స్ వారీగా షెడ్యూల్ ప్రకారం వైద్య శిబిరాల ఏర్పాటు..

రాష్ట్రంలోని ప్రజల అన్నిరకాల ఆరోగ్య సమస్యలను గుర్తించి తగు వైద్యం అందించడంతో పాటు, గర్భిణులు, బాలింతలు, రక్తహీనత బాధితులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ మందులు, ఫుడ్ సప్లిమెంట్స్ కూడా ఉచితంగా అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

సెప్టెంబర్ 15న ప్రారంభమైన "జగనన్న ఆరోగ్య సురక్ష"లో భాగంగా ఇప్పటికే 1.38 కోట్ల కుటుంబాలను సందర్శించి 6.07 కోట్ల వైద్య పరీక్షలు నిర్వహించిన జగనన్న ప్రభుత్వం..

## ఐదు దశల్లో "జగనన్న ఆరోగ్య సురక్ష"



### మొదటి దశ
### గృహ సందర్శన..

సెప్టెంబర్ 15 నుండి షెడ్యూల్ ప్రకారం ఇంటింటికీ వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, జగనన్న మీద, జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ, అభిమానం ఉన్న ఔత్సాహికులతో కూడిన టీమ్..

షెడ్యూల్ ప్రకారం మీ సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంప్ ప్రారంభానికి 15 రోజుల ముందు..



### రెండవ దశ
### ఉచిత వైద్య పరీక్షలు, టోకెన్ల జారీ..

ఏఎన్ఎం, సీహెచ్‌వో, ఆశా వర్కర్ల ద్వారా వాలంటీర్ల సహకారంతో ప్రజలకు ఇంటివద్దే బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, యూరిన్, స్పూటమ్ (కళ్లె) పరీక్షలతో పాటు జ్వరంతో బాధపడుతున్న వారికి మలేరియా, డెంగీ లాంటి మొత్తం 7 రకాల పరీక్షలు నిర్వహించి.. ఫలితాలు ఆరోగ్య సురక్ష యాప్‌లో నమోదు తర్వాత ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా ఎలా ఉపయోగించుకోవాలో అవగాహన కల్పిస్తారు.. హెల్త్ క్యాంపు తేదీ, స్థలం వంటి వివరాలతో కూడిన టోకెన్ల జారీ..

షెడ్యూల్ ప్రకారం మీ సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంపు ప్రారంభానికి 14 రోజుల ముందు నుండి..



### మూడవ దశ
జరగనున్న "జగనన్న ఆరోగ్య సురక్ష" హెల్త్ క్యాంప్ పై అవగాహన కల్పించేందుకు వాలంటీర్లు, ప్రజా ప్రతినిధుల ఇంటింటి సందర్శన..

ఆరోగ్య సమస్యలున్నవారు వైద్య శిబిరాలకు హాజరయ్యేందుకు వీలుగా వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, జగనన్న మీద, జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ, అభిమానం ఉన్న ఔత్సాహికులతో కూడిన టీమ్ మీ సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంప్ నిర్వహించే 3 రోజుల ముందు సదరు గృహాలను మరోసారి సందర్శించి హెల్త్ క్యాంపు పై అవగాహన కల్పించి తేదీ, స్థలం వివరాలు గుర్తు చేస్తారు..

షెడ్యూల్ ప్రకారం హెల్త్ క్యాంపునకు 3 రోజుల ముందుగా..




### నాల్గవ దశ
### జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం.. (హెల్త్ క్యాంప్)

10,032 విలేజ్ హెల్త్ క్లినిక్స్ పరిధిలో ఎమ్మార్వో /ఎంపీడీవోలు, 542 యుపిహెచ్‌సిల పరిధిలో మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తారు. నలుగురు సీనియర్ డాక్టర్లచే ఉచిత వైద్య పరీక్షలు, ఉచితంగా మందుల పంపిణీ.. అవసరమైన వారికి ఉచితంగా కంటి పరీక్షలు, కళ్లద్దాలు, ఈసీజీ మరియు రక్త పరీక్షలు, అవసరమైన వారికి ఫుడ్ సప్లిమెంట్స్ మ్యాపింగ్‌తో పాటు "డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ", "ఆరోగ్య ఆసరా" పై అవగాహన.. టోకెన్లు లేనివారు కూడా నేరుగా క్యాంపు వద్దకు వచ్చి ఉచిత వైద్యసేవలు పొందేలా ప్రత్యేక ఏర్పాట్లు..

షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 15 వరకు మీ సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంపు..



### ఐదవ దశ
### నిరంతర పర్యవేక్షణ..

మెరుగైన వైద్యం కోసం హెల్త్ క్యాంపులలో డాక్టర్లు సిఫారసు చేసిన రోగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో చేర్చి అవసరమైన వైద్యం అందేలా చేస్తూ, ఇప్పటికే ఆరోగ్యశ్రీ సేవలు అందుకున్న వారికి ఫాలోఅప్ సేవలు, ఉచితంగా మందులు అందించేందుకు వీలుగా గ్రామానికి చెందిన ఫ్యామిలీ డాక్టర్, వాలంటీర్లు, సీహెచ్ఓ, ఏఎన్ఎంలు వారికి తోడుగా నిలిచి చేయి పట్టుకుని నడిపిస్తారు..

నిరంతరం మీ చేయి పట్టుకుని తోడుగా ఉంటూ..

## ఇది ప్రాణం విలువ తెలిసిన ప్రభుత్వం..

శ్రీమతి. విడదల రజిని, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# విశాఖ సమాచారమ్

సోమవారం 23-10-2023


## నవదుర్గ యొక్క తొమ్మిది రూపాలు...!

1. జన్మనిస్తున్న అమ్మాయి "శైలపుత్రి" రూపం...
2. "బ్రహ్మచారిణి" రూపం కన్యత్వం దశ వరకు ఉంటుంది.
3. వివాహానికి ముందు చంద్రుని వలె స్వచ్ఛంగా ఉండటం, తను "చంద్రఘంట" తో సమానం.
4. ఆమె ఒక కొత్త జీవికి జన్మనివ్వడానికి గర్భం దాల్చినప్పుడు "కూష్మాండ" రూపంలో ఉంటుంది.
5. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత, అదే స్త్రీ "స్కందమాత" అవుతుంది.
6. సంయమనం మరియు ఆధ్యాత్మిక అభ్యాసాన్ని కలిగి ఉన్న స్త్రీ "కాత్యాయని" రూపంలో ఉంటుంది.
7. తన సంకల్పంతో తన భర్త అకాల మరణాన్ని గెలుచుకోవడం ద్వారా, ఆమె "కాళరాత్రి" లాగా ఉంటుంది.
8. ప్రపంచానికి ఉపకారం చేయడం ద్వారా (తనికి కుటుంబం ప్రపంచం), ఒకరు "మహా గౌరి" అవుతారు.
9. భూమిని విడిచి స్వర్గానికి వెళ్లే ముందు, ఆమె "సిద్ధిదాత్రి" అవుతుంది, ఆమె తన పిల్లలను ప్రపంచంలోని సిద్ధి (అన్ని ఆనందం మరియు సంపద) తో ఆశీర్వదిస్తుంది..

**విజయదశమి ఎప్పుడు ?**

మంగళవారం రోజున లేని శ్రవణ నక్షత్రం

శమీ పూజకు ప్రధానం శ్రవణా నక్షత్రం

అయోమయం గందరగోళం మధ్య హిందూ సంప్రదాయ పండుగలు ప్రతి సంవత్సరం ప్రజలను తికమక పెడుతున్నాయి. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా విజయదశమి ఏ రోజున అనే విషయంలో దోబూచులాడుతుంది. ధర్మశాస్త్ర గ్రంథాలైన లినిర్ణయ సింధు, ధర్మసింధులి ప్రకారము విజయదశమి 23న సోమవారం రోజు జరుపుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

అసలు కారణం ఏమిటి?

విజయదశమి పండగ ఏ రోజున అనే విషయమై గందరగోళ పరిస్థితులను తెరదించే ప్రయత్నంలో భాగంగా విజయదశమి పండుగ పై పూర్తి వివరణ ఇది.

విజయదశమి పండుగకు ప్రధానంగా కావలసినది దశమితో కూడిన శ్రవణా నక్షత్రం...

ఈ శ్రవణా నక్షత్రం సమయంలోనే శమీ పూజ జరపవలసి ఉంటుంది. శమీ పూజకు అత్యంత ప్రాధాన్యమైనది. శ్రవణా నక్షత్రం 22వ తారీకు ఆదివారం సాయంత్రం గంటలు 3:35 నిమిషములకు వచ్చి తెల్లవారి సోమవారం 23వ తేదీ సాయంత్రం గంటలు 3:35 నిమిషముల వరకు ఉంటుంది.మంగళవారం నాడు ధనిష్ట నక్షత్రం చొరబడుతుంది.ధనిష్ట నక్షత్రం విజయదశమి పండుగకు విరుద్ధం.

ఈ ప్రకారంగా సోమవారంనాడు అపరాహ్ణ ముహూర్తం లో దశమి పగలు గంటలు 2:29 నిమిషములకు వరకు ఉంది. అపరాహ్ణ కాలము పగలు గంటలు 1:00 నుండి మధ్యాహ్నము గంటలు 3: 28 వరకు ఉంటుంది. ఈ సమయంలో శ్రవణా నక్షత్రముతో దశమి కూడితే అది విజయదశమి అవుతుంది. కనుక దశమి తో శ్రవణ నక్షత్రం కూడినందున తేదీ లి23 -10-2023 సోమవారంలి రోజు లిదసరా పండుగలి,లిశమీ పూజలి జరుపుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

శృంగేరి పీఠంలో కూడా విజయదశమి శమీ పూజ సోమవారము నిర్వహిస్తున్నట్లు పీఠం నిర్వాహకులు వెల్లడించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని పలు దేవస్థానాలలో 23 వ తారీఖున జరుపుకోవాలని చెబుతున్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానంలో 23 సోమవారం నాడే విజయదశమి ఆచరించుచున్నారు.

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ పంచాంగం అనుసరించి విజయవాడ కనకదుర్గ దేవాలయంలో కూడా 23 సోమవారం రోజున దసరా పండగ చేయుచున్నారు.

పంచాంగ కర్తలందరూ కలసి గత మాసంలోనే విజయదశమి 23 సోమవారం జరుపుకోవాలని నిర్ణయించినారు.

అందువల్ల 23వ తేది సోమవారం రోజున దసరా పండుగ శమీ జరుపుకోవడం అందరికీ శ్రేయస్కరం.

తొమ్మిదో రోజు- మహిషాసురమర్దినిగా అమ్మవారిని అలంకరిస్తారు. నైవేద్యంగా రవ్వతో చక్రపొంగలి, చక్కర పొంగల్ సమర్పిస్తారు.



**తొమ్మిదో రోజు- మహిషాసురమర్దినీదేవి**

**శ్లోకం: మహిషమస్తక నృత్తవినోదిని, స్ఫుట రణన్మణి నూపుర మేఖలా, జననరక్షణ మోక్షవిధాయినీ, జయతి శుంభనిశుంభ నిషూదినీ**

నవ అవతారాల్లో మహిషాసురమర్దినిని మహోగ్ర రూపంగా భావిస్తారు. మహిషాసురుని సంహరించిన అశ్వయుజ శుద్ధ నవమిని 'మహర్నవమి'గా జరుపుకుంటారు. సింహవాహనాన్ని అధిష్టించి ఆయుధాలను ధరించిన చండీ సకల దేవతల అంశలతో మహాశక్తి స్వరూపంగా దర్శనమిస్తుంది. ఈ తల్లిని పూజిస్తే సకల దేవతల అనుగ్రహం కలుగుతుంది. మహిషాసురమర్దిని ఆరాధన వల్ల భయాలన్నీ తొలగిపోతాయి. సర్వకార్యాల్లో విజయం సిద్ధిస్తుంది.

# 13 ఏళ్ల పెంపుడు కూతురి ఘాతుకం

## ముగ్గురి అరెస్టు.. రాజమహేంద్రవరంలో ఘటన

**రాజమహేంద్రవరం:** తన ప్రేమకు పెంపుడు తల్లి అడ్డొస్తోందని, పనిలో పనిగా ఆమెను చంపేస్తే ఆస్తికూడా కలిసొస్తుందని పదమూడేళ్ల బాలిక దారుణానికి ఒడిగట్టింది. ప్రియుడితో కలిసి స్కెచ్ వేసి, మరో ఇద్దరి స్నేహితులతో కలిసి తల్లిని చంపేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఈ దారుణం చోటుచేసుకుంది. డీఎస్పీ విజయ్‌పాల్ కథనం ప్రకారం. కంబాలపేటకు చెందిన సిద్ధాబత్తుల మార్గరేట్ జూలియానా(63), నాగేశ్వరరావు దంపతులు ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేసి రిటైరయ్యారు. వీరికి సంతానం లేకపోవడంతో 13 ఏళ్ల కిందట ఒక బాలికను దత్తత తీసుకున్నారు. నాగేశ్వర రావు ఏడాది కిందట మరణించారు. దీంతో జూలియానా, బాలిక మాత్రమే ఇంట్లో ఉంటున్నారు. అదే ప్రాంతానికి చెందిన గార ఆకాశ్‌తో ఆ బాలిక ప్రేమలో పడడం, అతడితో తరచూ ఫోన్లో మాట్లాడుతుండడంతో జూలియానా కూతురిని మందలించారు.

అయితే, తమ ప్రేమకు పెంపుడు తల్లి అడ్డొస్తోందని బాలిక ద్వేషం పెంచుకొంది. పైగా ఇద్దరూ ప్రభుత్వోద్యోగులుగా పనిచేయడంతో వారి పేరిట పెద్ద మొత్తంలో ఆస్తులుంటాయని, జూలియానాను అడ్డుతొలగించుకుంటే ఆస్తి మొత్తం తనకే వస్తుందని ప్రియుడితో కలిసి స్కెచ్ వేసింది. ఈ క్రమంలో ఈ నెల 17న బాత్‌రూంలో కాలుజారిపడి గాయపడిని జూలియానా మంచంపట్టారు. ఇదే అదనుగా భావించిన బాలిక గార ఆకాశ్‌తోపాటు, అయ్యప్పనగర్‌కు చెందిన వీపీ అక్షయ్‌కుమార్, ఆర్యాపు రానికి చెందిన దాశ్యం దినేశ్‌రాయ్‌లను ఇంటికి పిలిచింది. అప్పటికే సీసీ కెమెరాలను స్విచ్ఛాఫ్ చేసింది. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో నిద్రిస్తున్న జూలియానా కాళ్లను దినేశ్, చేతులను అక్షయ్ అదిమిపట్టుకోగా బాలిక, ఆకాశ్ వస్త్రంతో ఆమె ముఖంపై గట్టిగా నొక్కి ఊపిరాడకుండా చేసి చంపేశారని డీఎస్పీ వివరించారు. మృతురాలి సోదరుడు కాటి అగరయ్య ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. బాలికపై అనుమానం వచ్చి ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. బాలికను జువైనల్ హోంకు తరలించారు. మిగిలిన ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌పై తరలించారు. హత్య కేసును నాలుగు రోజుల్లోనే ఛేదించిన సిబ్బందిని ఎస్పీ జగదీశ్ అభినందించారు.

# పండుగ వేళ దొంగల సవాల్



**రణస్థలం:** దసరా పండుగ వేళ జిల్లాలో దొంగతనాలు పెరిగిపోయాయి. దసరా సెలవుల నేపథ్యంలో చాలామంది ఇళ్లకు తాళాలు వేసుకుని స్వగ్రామాలకు వెళ్లిపోయారు. ఇదే అదనుగా దొంగలు రెచ్చిపోతున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దోపిడీలకు పాల్పడుతున్నారు.

ఈ నెల 14న పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో దొంగలు రెచ్చిపోయారు. బ్యాంకుల వద్ద పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాల్లో డిక్కీలను తొలగించి రూ.1.20లక్షల సొమ్మును పట్టుకుపోయారు. ఒకేరోజు జంట పట్టణాల్లో ఈ తరహా దొంగతనాలు మూడు జరిగాయి. అదే రోజు రణస్థలంలో ఓ మహిళ బ్యాగులోని నగదును గుర్తుతెలియని దొంగ పట్టుకుపోయాడు. వేల్పురాయికి చెందిన బాలత్రిపురసుందరి డ్వాక్రా రుణం రూ.లక్ష తీసుకొని బ్యాగులో పెట్టుకుంది. గుర్తుతెలియని ఆగంతకుడు వెంటాడి మరీ బ్యాగును అపహరించడంతో బాధితురాలు లబోదిబోమంటోంది.

జిల్లాలో రోజూ ఏదో ఒకచోట దొంగతనం చేసి పోలీసులకు సవాల్ విసురుతున్నారు. ఇళ్లు, షాపులు, వాణిజ్య సముదాయాలతో పాటు పొలాల్లో ఉన్న మోటార్లు, ఇంజన్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సైతం చోరీ చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో జిల్లావ్యాప్తంగా ప్రధాన రహదారులు, కూడళ్లలో 994 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు అధికారులు చెబుతున్నారు. ఇవి సక్రమంగా పనిచేయడం లేదనే ఫిర్యాదులు ఉన్నాయి. అలాగే సిబ్బంది కొరత కారణంగా నైట్‌బీట్ తగ్గింది. ఈ క్రమంలో దొంగలు పెరిగిపోతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. నిఘా పటిష్టంతో పాటు గస్తీ ముమ్మరం చేశామని పోలీసులు చెబుతున్నా జిల్లాలో దొంగతనాలు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇంటర్ లాకింగ్ సిస్టంపై ప్రజలకు ఆశించిన స్థాయిలో అవగాహన కల్పించడం లేదు. అలాగే దొంగతనాలపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేస్తున్న పోలీసులు విచారణలో మాత్రం ఆశించిన స్థాయిలో పురోగతి చూపడం లేదు. జిల్లా మీదుగా నేషనల్ హైవే, అంతర్ రాష్ట్ర రహదారులు, రైలు మార్గం ఉండడం దొంగతనాల పెరుగుదలకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు. ఒడిశాతో పాటు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ముఠాలు జిల్లాలో ప్రవేశించాయనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో రాత్రిపూట వాహన తనిఖీలు, గస్తీలను పోలీస్ శాఖ ముమ్మరం చేసింది.

**అరకొరగా సిబ్బంది:**

జిల్లాలో ఓవైపు చోరీలతో పాటు మరోవైపు హత్యలు, బలవన్మరణాలు, రోడ్డు ప్రమాదాలు, ఆస్తి తగదాలు పెరుగుతున్నాయి. పోలీసులు క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో పోలీసుస్టేషన్‌కు 32 మందికిపైగా సిబ్బంది ఉండాల్సి ఉండగా, సగం మంది కూడా లేకపోవడం గమనార్హం. ఉమ్మడి జిల్లాలో 42 పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. వీటితో పాటు సీసీఎస్, మహిళా, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లు కొనసాగుతున్నాయి. తీర ప్రాంత గస్తీకి మరో మూడు మెరైన్ పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. ఏ స్టేషన్‌లో కూడా పూర్తిస్థాయి సిబ్బంది లేరు. బీ గ్రేడ్ స్థాయిలో కొనసాగుతున్న శ్రీకాకుళం వన్‌టౌన్, టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సైతం అరకొరగానే పరిస్థితి ఉంది. సీ గ్రేడ్‌లో ఉన్న కాశీబుగ్గ, రాజాం, ఇచ్ఛాపురం పోలీస్‌స్టేషన్లలో అదే పరిస్థితి. జిల్లా పోలీస్ శాఖలో శ్రీకాకుళం, పాలకొండ, కాశీబుగ్గ సబ్ డివిజన్లు ఉన్నాయి. ప్రస్తుతం ఎస్పీతో పాటు ఏఎస్పీలు ముగ్గురు, డీఎస్పీలు 13 మంది శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు. మొత్తం 12 సర్కిళ్లకుగాను 22 మంది సీఐలు, 120 మంది ఎస్ఐలు, 138 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు 365 మంది, కానిస్టేబుళ్లు 1,200 మంది విధులు నిర్వహిస్తున్నారు. 850 మంది హోంగార్డులు సేవలందిస్తున్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా 14,000 మంది కానిస్టేబుల్ కొరత ఉన్నట్టు పోలీస్ యంత్రాంగం చెబుతోంది. జిల్లాలో 1,000 మంది కానిస్టేబుళ్లను నియమిస్తే కానీ అన్ని పోలీస్‌స్టేషన్లలో సిబ్బంది కొరత తీరదని అధికారులు చెబుతున్నారు.

**ఇంటర్ లాకింగ్‌ను వినియోగించుకోవాలి**

దొంగతనాల నియంత్రణకు ప్రత్యేకంగా దృష్టి సారించాం. దసరా సెలవులకు ఇళ్లకు తాళాలు వేసిన వారు విధిగా పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. ఇంటర్ లాకింగ్ సిస్టంను ఆశ్రయించాలి. దొంగతనం నియంత్రణకు అదో చక్కటి సాధనం. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

# పవన్ కల్యాణ్‌కు మంత్రి బొత్సా సవాల్



ఏపీ మంత్రి బొత్సా సత్యనారాయణ జనసేనాని పవన్ పై కీలక వ్యాఖ్యలు చేసారు. విద్యాశాఖ ఆంగ్ల భోధన కోసం తీసుకుంటున్న నిర్ణయాలు బైజూస్‌తో ఒప్పందంలో అవినీతి జరిగిందని పవన్‌తో సహా జనసేన నేతలు ఆరోపిస్తున్నారు. వీటి పైన బొత్సా స్పందించారు. ఈ నెల 26న ఇచ్ఛాపురం నుంచి బస్సు యాత్ర ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. వై ఏపీ నీడ్స్ జగన్ పేరుతో జనంలోకి వెళ్తామన్నారు. ప్రజలకు చేసిన మంచి వివరిస్తామని వెల్లడించారు.

**వై ఏపీ నీడ్స్ జగన్:** వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నారేళ్లల్లో మంచి జరిగిందని మంత్రి బొత్సా వివరించారు. ప్రజలకు జరిగిన మేలును వివిరించటమే లక్ష్యంగా బస్సు యాత్ర ఉద్దేశమని స్పష్టం చేసారు. సామాజిక సాధికార బస్సు యాత్రతో ప్రజలకు మరింత చేరువ అవుతామని చెప్పారు. సమాజిక న్యాయం చేసిన నాయకుడు సీఎం జగన్ మాత్రమేనని చెప్పుకొచ్చారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా నేరవేర్చామని చెప్పారు. వైసీపీ పాలనలో జరిగిన సంక్షేమం డెవలప్‌మెంట్ గురించి 175 నియోజకవర్గాల ప్రజలకు వివరిస్తామని వెల్లడించారు. సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారం ఆలోచిస్తూ ముందుకు వెళ్తున్నామని బొత్సా వివరించారు. బెల్టుషాపులు లేకుండా నియంత్రణ చేసామని చెప్పారు.

**పవన్‌కు అవగాహన లేదు:** మేనిఫెస్టోను ముందుకు తీసుకెళ్లి ఓట్లు అడిగే దమ్ము టీడీపీకి ఉందా అని బొత్సా ప్రశ్నించారు. పవన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏ అంశం పైనా అధ్యయనం చేయకుండా మాట్లాడుతున్నారని దుయ్య బట్టారు. బైజూస్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా కంటెంట్ అందిస్తున్నామని చెప్పారు.

పేద విద్యార్థులు ఇంగ్లీషు మీడియంలో చదవకూడదా అని ప్రశ్నించారు. మన విద్యార్థులు అందరూ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలనేది ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేసారు. ఉత్తరాంధ్రకు రైల్వే జోన్ రావాలన్నదే తమ డిమాండ్ అని వెల్లడించారు. ఏపీలో తలసరి ఆదాయం పెరిగిందని చెప్పారు. బైజూస్ తో ఒప్పందం పైన ఆరోపణలు చేస్తున్న పవన్ సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తారా అని సవాల్ చేసారు.

**ప్రజల్లోకి వెళ్లి వివరిస్తాం:** తన పైన కేసులు పెడతానని పవన్ మాట్లాడుతున్నారని అధికారంలోకి వస్తున్నట్లు కలలు కంటున్నారని బొత్సా ఎద్దేవా చేసారు. నాలుగున్నారేళ్లుగా సీఎం జగన్ సంక్షేమ పాలన అందిస్తున్నారని ఉత్తరాంధ్ర పార్టీ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు.

సామాజిక సాధికార బస్సు యాత్రను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఈ యాత్రలో ప్రతీ ఒక్కరికీ జరిగిన మేలు వివరిస్తామన్నారు. దళితులు, గిరిజనులకు సీఎం జగన్ చేసిన మేలు గతంలో ఎవరూ చేయలేదన్నారు. ఈ నెల 26న ఇచ్ఛాపురం నుంచి బస్సు యాత్ర ప్రారంభించి మొత్తం 175 నియోజకవర్గాల్లోనూ కొనసాగుతుందని వెల్లడించారు.

**పంచాంగం**

సోమవారం 23-10-2023

శోభకృత్ నామ సంవత్సరము

దక్షిణాయణం శరదృతువు

ఆశ్వయుజ మాసం

**తిథి : శు. నవమి ప. 03.11**

**నక్షత్రం : శ్రవణం ప. 03.43**

**వర్జ్యం : రా. 07.27 ల 08.57**

# వైసీపీ రెడ్ల పార్టీనే

తమ పార్టీ (వైసీపీ) రెడ్ల పార్టీ అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. ఏ రెడ్డి అయినా తన యజమాని (జగన్)ని తిడితే తానూ తిడతానని, అసలు తమ పార్టీనే రెడ్ల పార్టీ అయినపుడు రెడ్లను తిట్టాల్సిన ఖర్మ తనకేముందని వ్యాఖ్యానించారు.

# నాకో అవకాశం ఇవ్వండి...డాక్టర్ బంగారయ్య




**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం అడ్డరోడ్డులో విలేకరుల ఆత్మీయ సమావేశం లో డాక్టర్ బుడుమూరు బంగారయ్య మాట్లాడుతూ ట్రామా కేర్ సెంటర్, సి టీ స్కాన్‌ను నక్కపల్లి హాస్పిటల్‌లో ఏర్పాటు చేస్తానన్నారు. 'కలలు కనండి సాకారం చేసుకోండి' అంటూ, 'నా కల ఏమ్మెల్యే కావడం' అని అన్నారు. పాయకరావుపేట ప్రజలకు సేవ చేయడానికి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి చేసి చూపుతాను అని డాక్టర్ బంగారయ్య విన్నవించుకున్నారు. చదువుకుని గొప్ప వాళ్ళు కావచ్చు, నా అభిప్రాయం పేద వానిగా నా జీవితం మొదలైనప్పటికీ, ఈరోజు ఉన్నతమైన స్థితిలో ఉన్నానంటే చదువు, వైద్యం, వృత్తిపరంగా సేవలు చేస్తున్నాను కాబట్టే. ఇంకా ఎక్కువగా అన్ని రంగాలను అభివృద్ధి చేయాలని ఉంది. దానికి సరైన మార్గం ఏమ్మెల్యేగా మీరు అంతా సపోర్ట్ చేసి గెలిపించిన యెడల ఎంతో సేవ చేసుకుంటానని పత్రికా విలేకరుల ముందు తెలియజేస్తున్నాను అని అన్నారు. అలానే విలేఖరి మిత్రులందరికీ ఇంటి స్థలములు ఇప్పిస్తాను అని వాగ్దానం చేసారు. ప్రజా సంఘములో ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ఆత్మీయ సమావేశంలో డా॥ బంగారయ్య తన అభిప్రాయాలను ఇలా ప్రజలముందుంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడెటేషన్ కమిటీ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు అర్జున్, సీనియర్ జర్నలిస్ట్ నీలి సత్యనారాయణ, జిల్లా అదనపు కార్యదర్శి జి వి రమణ, డి.రాంబాబు, మురళి, పెంటయ్య, కృష్ణ, సత్యనారాయణ, కుమార్, వెంకటేష్, రాజు, చిట్టిబాబు, రానా, మూర్తి, రుద్ర, హరిబాబు, పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్టూరులో బాబుతో నేను రచ్చబండ కార్యక్రమాలు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైకాపా పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి చెందింది జగన్ రెడ్డి, భారతీ రెడ్డి, సజ్జల లు మాత్రమే అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. జగన్ రెడ్డి తుగ్లక్ పాలనతో రాష్ట్రం 20సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రపంచ దేశాలే ఖండిస్తున్నాయాని అన్నారు. చంద్రబాబు విజన్ ఏమిటో ఐటీ ఉద్యోగులను అడిగితే తెలుస్తుందని అన్నారు. ఆదివారం అనకాపల్లి మండలం, మార్టూరు గ్రామంలో జరిగిన బాబుతో నేను కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రచ్చబండ నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి బాబుతో నేను కరపత్రాలను పంపిణి చేశారు. అంతకుముందు చంద్రబాబు నాయుడు క్షేమంగా తిరిగి రావాలని శ్రీ పరదేశమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి 108 కొబ్బరి కాయలను కొట్టారు. 2024 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని అన్నారు. టీడీపితోనే గ్రామల అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, కర్రి బాబీ, కోడి అప్పారావు, అల్లం అప్పారావు, కోట్ని సురేష్, తలారి కాశీ నాయుడు, బత్తుల రమేష్, బొజ్జా అప్పారావు, కరణం అప్పల శ్రీనివాసరావు, సర్పంచ్ మోయ్యా భవానీ, నూకరాజు, పెద్దిశెట్టి లోవ లక్ష్మీ, శంకర రావు, కరణం వెంకట రమణ, మండే అప్పల కొండా, జోమ్మల బాబా రావు, గంట్లా వెంకట రమణ, అల్లం శేషు బాబు, చెళ్ళబోయిన తాతారావు, చిన్ని సోవియట్, జనసేన నాయకులూ పల్లెల గణేష్, సేనాపతి రవి, సన్యాసి నాయుడు, కరణం సన్యాసి, పోతిన సాధు బాబు, కొమ్ముర్రు దుర్గా ప్రసాద్, కొమ్మన పల్లి శ్రీనివాస్, కరణం శ్రీనివాసరావు, గాంట్ల సత్యనారాయణ, గంటల నరసింగ్, తదితరులు పాల్గొన్నారు.


0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 20 విశాఖపట్నం, 23 అక్టోబరు 2023 సోమవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ప్రొద్దుటూరులో 300 కేజీల బంగారం సీజ్



వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో ఐటీ అధికారుల తనిఖీలు ముగిశాయి. నాలుగు బంగారం దుకాణాల్లో బిల్లులు లేని సుమారు 300 కిలోల బంగారాన్ని అధికారులు సీజ్ చేశారు. విజయవాడ, తిరుపతికి చెందిన ఐటీ అధికారులు గత నాలుగు రోజులుగా ప్రొద్దుటూరులోని బుశెట్టి జువెలర్స్, డైమండ్స్ దుకాణాలతో పాటు గురురాఘవేంద్ర, తల్లం దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. అనంతరం భారీ ఎత్తున బంగారం సీజ్ చేశారు. సీజ్ చేసిన బంగారాన్ని అట్ట పెట్టెలు, సూట్‌కేసుల్లో భద్రపరిచి వాహనాల్లో తిరుపతికి తరలించారు. ఇతర ప్రాంతాల నుంచి బిల్లులు లేకుండా భారీ ఎత్తున బంగారాన్ని దిగుమతి చేసుకున్నట్లు ఐటీ శాఖ అధికారులు గుర్తించారు.

బంగారం వ్యాపారంలో ప్రొద్దుటూరు రెండో ముంబయిగా ఖ్యాతి గడించింది. దీంతో భారీగా అక్రమ బంగారం దిగుమతి అవుతోందన్న పక్కా సమాచారంతో అధికారుల నాలుగు దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు.

(మిగతా 7లో)

## విశాఖను ఇప్పట్లో రాజధానిగా ప్రకటించే అవకాశం లేదు: జీవీఎల్



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** విశాఖను ఇప్పట్లో రాజధానిగా ప్రకటించే అవకాశం లేదని భాజపా ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. శ్రీకాకుళంలో పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ రాజధాని అంశం కోర్టు పరిధిలో ఉందని, ఇప్పట్లో రాజధానిగా ప్రకటించే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. కోర్టు తీర్పు ఆధారంగానే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అంతవరకు ముఖ్యమంత్రి వచ్చి కూర్చుంటారంటే ఎవరూ అభ్యంతరం చెప్పబోరని వివరిం చారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ఉత్తరాంధ్ర వెనుకబడిందని ఆరోపించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ సోమవారం విజయవాడకు రానున్నారని, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన నివేదికను ఆ రోజు విడుదల చేస్తారని తెలిపారు.

## తిరుమల భక్తులకు హైకోర్టు కీలక సూచనలు





శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదోవ రోజు ఆదివారం ఉదయం మలయప్ప స్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వర్ణరథంపై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తున్నారు. మలయప్ప స్వామిని దర్శించుకునేందుకు పురవీధుల్లోకి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అలాగే ఈరోజు రాత్రి 7 గంటలకు శ్రీనివాసుడు అశ్వ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ రోజుతో శ్రీవారి వాహన సేవలు ముగియనున్నాయి.

**నవరాత్రి బ్రహ్మోత్సవాలు:** శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. సోమవారం ఉదయం జరిగే చక్రస్నానంతో శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్స వాలు పరిసమాప్తం కానున్నాయి. కోవిడ్-19 సమయంలో ఆర్జిత సేవ టికెట్లు బుక్ చేసుకున్న భక్తులకు ప్రస్తుతం అవకాశం కల్పించాలని హై కోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను డివిజన్ బెంచ్ కొట్టివేసింది. ఆ సమయంలో ఆర్జిత సేవ టికెట్లు బుక్ చేసుకున్న మిగిలిన భక్తులకు కల్పించిన సదుపాయలనే ఉపయోగించుకోవాలని పిటిషనర్లను ఆదేశించింది.

**హైకోర్టు కీలక సూచనలు:** కోవిడ్-19 వ్యాప్తి నేపథ్యంలో టీటీడీ భక్తులకు శ్రీవారి దర్శనం రద్దు చేసింది. ఇందులో భాగంగా వస్త్రం, అభిషేకం సహా ఇతర ఆర్జిత సేవలను కూడా రద్దు చేసింది. ఆర్జిత సేవ టికెట్లు అడ్వాన్స్ బుకింగ్ చేసుకున్న భక్తులు టికెట్ సొమ్ము వెనక్కు తీసుకోవడమో, లేదా టీటీడీ కల్పించే దర్శనం సదుపాయం ఉపయోగించుకునే వీలు కల్పించింది.

ఈ రకంగా సుమారు 16 వేల మంది భక్తులు ఆర్జిత సేవలో పాల్గొనలేక పోయారు. కొందరు టీటీడీ కల్పించిన దర్శనం చేసుకోగా, మరి కొందరు ఆర్జిత సేవ టికెట్ మొత్తం వెనక్కు తీసుకున్నారు. అయితే 16 మంది భక్తులు తమకు ఆర్జిత సేవలో పాల్గొనేలా టీటీడీ ని ఆదేశించాలని హై కోర్టు ను ఆశ్రయించారు.

**టీటీడీ సదుపాయాలు ఉపయోగించుకోండి:** కోవిడ్ 19 ప్రమాదం ముగిసినందువల్ల పిటిషనర్లకు వారు బుక్ చేసుకున్న ఆర్జిత సేవలో పాల్గొనే అవకాశం కల్పించాలని సింగిల్ జడ్జి ఆదేశించారు. దీనిపై టీటీడీ డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేసింది. భక్తులు దశాబ్దాలకు ముందే ఆర్జిత సేవా టికెట్లు బుక్ చేసుకున్నందు వల్ల పిటిషనర్లకు ఆర్జిత సేవలో పాల్గొనే అవకాశం కల్పించలేమని టీటీడీ స్టాండింగ్ కౌన్సిల్ డివిజన్ బెంచ్ కు వివరించారు. ఈ వివరణతో ఏకీభవించిన న్యాయమూర్తులు టీటీడీ ఇచ్చిన రెండు సదుపాయాల్లో ఏదో ఒకటి ఉపయోగించుకోవాలని పిటిషనర్లకు సూచించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలను కొట్టి వేసింది.

## దూసుకొస్తోన్న పెను తుఫాన్



ముంబై: అరేబియా సముద్రంలో ఏర్పడిన వాయుగుండం తుఫాన్‌గా మారింది. వచ్చే 24 గంటల వ్యవధిలో మరింత తీవ్ర రూపాన్ని దాల్చనుంది. క్రమంగా ఇది ఆగ్నేయ ఆసియా దేశాల వైపు కదులుతుందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో మహారాష్ట్ర, గుజరాత్‌లల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

అరేబియా సముద్రంలో ఈ నెల 20వ తేదీన అల్పపీడనం ఏర్పడిన విషయం తెలిసిందే. క్రమంగా ఇది వాయుగుండంగా మారింది. అర్ధరాత్రి దాటిన తరువాత తుఫాన్‌గా మారినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. వచ్చే 24 గంటల వ్యవధిలో మరింత తీవ్రరూపం దాల్చుతుందని పెను తుఫాన్‌గా మారుతుందని పేర్కొంది.

సైక్లోనిక్ ఫార్ములా ప్రకారం, ఈ సారి తుఫాన్‌కు పేరు పెట్టే అవకాశం భారత్‌కు లభించింది. దీనికి తేజ్ అని పేరు పెట్టింది. రాత్రి 11:30 నిమిషాలకు ఈ తుఫాన్ యెమెన్‌లోని సొకొట్రాకు 330 కిలోమీటర్లు, ఒమన్‌లోని సలాలాకు 690 కిలోమీటర్లు, యెమెన్‌లోని అల్ ఘైదాకు 720 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది.

క్రమంగా ఇది పెను తుఫాన్‌గా మారుతుందని, అరబ్ దేశాల దిశగా కదులుతుందని వాతావరణ కేంద్రం వివరించింది. ప్రస్తుతం దీని కదలిక గంటకు 4 కిలోమీటర్లుగా నమోదైనట్లు పేర్కొంది. ఈ నెల 25వ తేదీ తెల్లవారు

(మిగతా 7లో)

## భీమిలి క్రైమ్ పోలీసు కౌన్సిలింగ్



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి క్రైమ్ పోలీస్ స్టేషన్లో రాత్రిపూట తిరిగే స్ట్రేంజర్స్‌ని మరియు పని పాటు లేకుండా ఖాళీగా ఉంటూ బీచ్ చూద్దామని రాత్రి రెండు గంటల సమయంలో ఊరకనే తిరుగుతున్న వ్యక్తులను పిలిచి కౌన్సిలింగ్ చేయడం జరిగింది. నేరాలు ఏ రకంగా జరుగుతాయి, రాత్రిపూట మీరు తిరగడం వలన మీకు కలిగిన నష్టాలు, దొంగలు తప్పించుకోవడానికి కలిగే అవకాశాలు, వంటి విషయాల గురించి చెప్పడం జరిగింది . బైకు దొంగతనాలు జరగకుండా మీరు వేయవలసిన లాక్స్ ఏ రకంగా ఉండాలి అనే దాని గురించి కూడా చెప్పడం జరిగింది. సీసీ కెమెరాలు ఉండటం వలన కలిగే ప్రయోజనాలు వంటి విషయాలు చెప్పడం జరిగింది.

## ఆంధ్ర వైద్య కళాశాల వందేళ్ల వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పడి వందేళ్లు అయిన సందర్భంగా నిర్వహించే వేడుకల ఏర్పాట్లను జీవీఎంసి కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ఆదివారం పరిశీలించారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో జరగనున్న వేడుకలకు ముఖ్య అతిథిగా భారత ఉప రాష్ట్రపతి, కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇతర ప్రముఖులు, ఆంధ్ర ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యాభ్యాసం చేసి ఉన్నత పదవుల్లో ఉన్నటువంటి పూర్వ విద్యార్థులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ జరుగుతున్నటువంటి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున నిర్వాహకులకు తగిన సూచనలు జారీ చేశారు. నిర్ణీత

(మిగతా 7లో)

## దుర్గాదేవిగా భక్తులకు అభయం



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దసరా ఉత్సవాల్లో ఎనిమిదో రోజు దుర్గాష్టమి సందర్భంగా దుర్గాదేవి అలంకరణలో యాత్రికులకు అమ్మవారు దర్శనం ఇస్తున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో యాత్రికులు తరలివస్తున్నారు. దీంతో ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు. దుర్గమ్మ నామస్మరణతో ఇంద్రగిరిలు ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత సంతరించుకున్నాయి.

శ్రీ దుర్గాదేవి అవతారంలో ఇంద్రకీలాద్రిపై దర్శనమిస్తున్న అమ్మవారిని చూసేందుకు పెద్ద ఎత్తున భక్తులు ఆదివారం క్యూలైన్ల ద్వారా వినాయక గుడి దగ్గర నుండి పైకి చేరుకుంటు న్నారు. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున ఇంద్రకీలాద్రికి తరలివస్తున్నారు. దుర్గగుడు అనే రాక్షసుడిని అష్టమి తిథి రోజున సంహరించిన రోజు కాబట్టే అమ్మవారిని శ్రీ దుర్గా దేవిగా కీర్తిస్తారు. అమ్మవారిని దుర్గాష్టమి నాడు ఆరాధించడం ఎంతో విశిష్టమైనదిగా భావిస్తారు. దుర్గాదేవి నామాన్ని స్మరించినా, ప్రార్థించినా, జపించినా అమ్మవారు కష్టం,

(మిగతా 7లో)

## నేత్రపర్వంగా శ్రీ నూకాంబిక అమ్మవారికి అభిషేకాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పుగా పేరుగాంచిన అనకాపల్లి శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానంలో శరన్నవ రాత్రులు ఉత్సవాలలో భాగంగా ఆదివారం బాలాలయంలో 108 కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి పంచలోహమూర్తికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గంధం, విభూతి, పంచదార, కొబ్బరినీళ్లతో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సతీమణి హిమగౌరి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు ప్రారంభించారు. 81వ వార్డ్ కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య, డా.జి. రామమూర్తి, 83వ వార్డ్ ఇన్‌చార్జి జాజుల రమేష్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, భోగలింగేశ్వర, సుంకరమెట్ట సత్యనారాయణ స్వామి, వెంకటేశ్వర స్వామి, సిద్ధిలింగేశ్వర దేవస్థానాల చైర్మన్‌లు వరుసగా ఆళ్ళ నాగేశ్వరావు, కేయం నాయుడు, సకలా గోవింద, నుదురుపాటి తాతాజీ, మాజీ కౌన్సిలర్ దాడి నారాయణరావు, వైసిపి నాయకులు వేగి త్రినాద్, కొణతాల కృష్ణంరాజు, కొణతాల

(మిగతా 7లో)

# బాదంతో థైరాయిడ్ వస్తుందా ?



డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచివి. డ్రై ఫ్రూట్స్ పేరు వినగానే గుర్తొచ్చేది బాదం. అయితే బాదం అందరికీ మంచిది కాదంటున్నారు.

బాదంలో ఫైబర్, ప్రోటీన్, విటమిన్ ఇ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. క్రమం తప్పకుండా తీసుకుంటే ఎముకలకు పటిష్ఠత, బరువు అదుపులో ఉండటం, మానసికంగా సమతుల్యత, గుండె జబ్బులు, కేన్సర్ నియంత్రణలో ఉంటాయి. అందుకే మెరుగైన ఆరోగ్యం కోసం బాదం తీసుకోవాలని చెబుతారు.

అయితే బాదం ఆరోగ్యానికి ఎంత మంచిదైనా సరే మితిమీరి తీసుకుంటే మాత్రం చాలా సమస్యలు తలెత్తుతాయంటున్నారు.

**బాదంతో దుష్పరిణామాలు:** బాదం పరిమితికి మించి అధికంగా తీసుకుంటే మినరల్స్, న్యూట్రియంట్స్ పరిమితి పెరిగి వాంతులు రావడం, కడుపులో అసౌకర్యం, విరేచనాలు, పేగు అనారోగ్యం వంటి జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అందుకే మితంగా తీసుకోవడం మంచిది. నట్స్ అలర్జీ ఉన్నవారు బాదం పాలు తీసుకోకపోవడమే మంచిది. లాక్టోస్ అలర్జీ ఉన్నవారు కూడా బాదం పాలకు దూరంగా ఉంటే మంచిది. ఆవుపాలలో కంటే బాదం పాలలో చక్కెర స్థాయి ఎక్కువగా ఉంటుంది. అందుకే డయాబెటిస్ సమస్యతో బాధపడేవారు బాదం తక్కువ తీసుకోవాలి.

**బాదంతో థైరాయిడ్ వస్తుందా :** బాదం పాలను గోయిట్రోజెనిక్ ఆహారంగా పరిగణిస్తారు. అంటే థైరాయిడ్ సమస్యకు బాదం పాలు కారణమవుతాయి. బాదం పాలను పరిమితికి మించి తీసుకుంటే థైరాయిడ్‌కు హాని కల్గించే రసాయనాలు విడుదలయ్యేందుకు కారణమ వుతాయి. బాదంపాలను కొంతమంది అవగాహన లేక తల్లిపాలకు ప్రత్యామ్నాయంగా భావిస్తుంటారు. కానీ బాదం పాలు పిల్లలకు అంత మేలు చేసేది కానే కాదు.

# పాలలో ఈ గింజలు కలిపి తాగితే ...

పాలు తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచింది. పాలలోని పోషకాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే పాలను అవిసె గింజలతో కలిపి తీసుకుంటే ఆరోగ్యానికి రెట్టింపు ప్రయోజనం చేకూరుతుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. అవిసె గింజల్లో ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, కొవ్వులు ఉన్నాయి. అవిసె గింజలో కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు కూడా ఉన్నాయి. అయితే అవిసె గింజలను పాలలో కలిపి తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.

**ఎలా తాగాలి:** పాలలో ఒక చెంచా అవిసె గింజలు వేసి ఉడికించాలి. బాగా మరిగిన తర్వాత పాలలో అవిసె గింజల గుణాలు మరింత పెరుగుతాయి. అనంతరం గింజలను వడపోసి వేరు చేసి పాలు తాగొచ్చు. లేదా అలానే వాటిని తినొచ్చు. అవిసె గింజలకు బదులుగా దాని పొడిని కూడా కలపుకుని తాగవచ్చు. ఈ పాలను రాత్రి వేళ పడుకునే ముందు తీసుకుంటే శరీరానికి చాలామంచిది.



**జీర్ణక్రియ మెరుగుపడుతుంది:** ఫ్లాక్స్ సీడ్‌లో ఫైబర్ గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉంటుంది. అవిసె గింజలను పాలలో మరిగించి తాగితే జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అవిసె గింజలు ప్రేగులకు చాలా మేలు చేస్తాయి. దీంతో ఉదర సంబంధిత సమస్యలకు కూడా దూరమవుతాయి.

**చక్కెర నియంత్రణ:** అవిసె గింజలు మధుమేహ బాధితులకు చాలా మేలు చేస్తాయి. అవిసె గింజలను పాలలో మరిగించి రోజూ తాగితే ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. ఇలా తాగడం వల్ల షుగర్ అదుపులో ఉంటుంది.

**బరువు తగ్గుతారు:** అవిసె గింజల్లో ఉండే పీచు బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. మీరు అధిక బరువు ఉన్నట్లయితే.. ప్రతిరోజా అవిసె గింజలను తినవచ్చు. అవిసె గింజలు-పాలు రోజంతా శక్తితో ఉంచుతాయి. ఇంకా కొవ్వును కరిగించి బరువును తగ్గించడంలో సహాయపడతాయి.

**నొప్పి నుంచి ఉపశమనం:** అవిసె గింజలు-పాలు రెండింటిలో కాల్షియం, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అవిసె గింజలను పాలలో మరిగించి తీసుకుంటే కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వీటిని రోజూ తీసుకోవడం వల్ల ఎముకలు, కండరాలు దృఢంగా మారుతాయి.

**హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది:** యాంటీఆక్సిడెంట్లు - ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు అవిసె గింజలలో ఉన్నాయి. ఇవి గుండెకు మేలు చేస్తాయి. అవిసె గింజలు- పాలు తీసుకోవడం వల్ల గుండెకు సంబంధించిన అనేక సమస్యలు దూరమవుతాయి.

# రోజూ అందంగా, మెరుస్తూ కన్పించాలంటే..



ఆరోగ్యం ఎంత ముఖ్యమో చర్మ సంరక్షణ కూడా అంతే అవసరం. ఉదయం లేవగానే ముఖ సంరక్షణ ఉంటే రోజంతా హాయిగా ప్రశాంతంగా ఉంటుంది.

ఉదయం బ్రేక్‌ఫాస్ట్ ఎప్పుడూ హెల్తీగా ఉండాలి. అలా ఉంటేనే రోజంతా మెరుగైన ఆరోగ్యంతో పాటు ఫిట్‌నెస్ ఉంటుంది. ఆరోగ్యంపై ఎలా శ్రద్ధ పెడతామో అలానే చర్మ సంరక్షణ కూడా ఉండాలి. ఉదయం లేవగానే ముఖ సంరక్షణ ఉంటే రోజంతా ఫ్రెష్‌గా, అందంగా కన్పిస్తారు. రోజూ ఎంత బిజీగా ఉన్నా..ఓ 10 నిమిషాలు మీ ముఖ సంరక్షణ లేదా ముఖ అందం కోసం కేటాయించాలి. మీ ముఖానికి రోజూ ఆ పదార్ధంరాస్తే రోజంతా హైడ్రేట్‌గా ఉంటుంది. స్కిన్ కేర్ ఎలా ఉండాలి,

ఉదయం లేవగానే ముందుగా మీ ముఖాన్ని క్లీన్సర్ సహాయంతో క్లీన్ చేయాలి. దీనివల్ల ముఖంపై పేరుకున్న వ్యర్థాలు, డెడ్‌స్కిన్, ధూళి తొలగి పోతాయి. దాంతో పాటు ఫ్రెష్‌నెస్ కలుగుతుంది. మీ స్కిన్‌ను బట్టి క్లీన్సర్ ఎంచుకోవాలి. మీ స్కిన్ సెన్సిటివ్ అయితే క్యామిల్ ఫ్రీ క్లీన్సర్ మంచిది. స్కిన్ ఆయిలీ అయితే ఆయిల్ ఫ్రీ క్లీన్సర్ వాడాలి. ఉదయం లేవగానే క్లీన్సర్ తప్పకుండా వాడాలి.

పసుపు, చందనం అనేది అద్భుతమైన ఆయుర్వేద ఔషధాలు. ఇవి ముఖానికి తక్షణం నిగారింపు ఇస్తాయి. ముఖానికి గ్లో వచ్చేందుకు పసుపు, చందనం ఫేస్‌ప్యాక్ అప్లై చేస్తుంటారు. దీనికోసం 2 చెంచాల చందనం పౌడర్ తీసుకుని కొద్దిగా పసుపు, గులాబీ ఆకులు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖంపై రాసి 20 నిమిషాలుంచాలి. ఆ తరువాత నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. రోజూ ఇలా చేయడం వల్ల ముఖం మరింత అందంగా, నిగారింపుగా మారుతుంది.

చాలామంది రాత్రివేళ సీరమ్ రాస్తుంటారు. కానీ ఉదయం వేళ కూడా సీరమ్ రాయడం చాలా మంచిది. అవసరం కూడా. ఉదయం వేళల్లో ముఖానికి సీరమ్ రాస్తే చర్మ సురక్షితంగా ఉంటుంది.

# కీళ్ల నొప్పులు పెరుగుతున్నాయా?



యూరిక్ యాసిడ్ ఏర్పడటం అనేది అసహజమైన ఆహారం తీసుకోవడం వల్ల ఈ సమస్య మొదలవుతుంది. ఆహారంలో ప్యూరిన్ ఆహారాలు తీసుకోవడం, అధిక బరువు, మధుమేహ వ్యాధి కారణంగా, మూత్రవిసర్జన మాత్రలు తీసుకోవడం, ఎక్కువ మద్యం సేవించడం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరుగుతుంది. శరీరంలో ఉన్న టాక్సిన్స్‌ను మూత్రపిండం తొలగించ లేనప్పుడు యూరిక్ యాసిడ్ పెరగడం అనే సమస్య వస్తుంది.

శరీరంలో టాక్సిన్స్ పెరగడం వల్ల కీళ్లలో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. శరీరంలో ఈ విషపదార్థాల పరిమాణం ఎక్కువగా ఉన్నప్పుడు, అవి స్ఫటికా ల రూపంలో శరీరంలోని కీళ్లలో చేరి నొప్పిని కలిగిస్తాయి. యూరిక్ యాసిడ్ పెరుగుదల కారణంగా చేతులు, కాళ్ళ కీళ్ళలో నొప్పి మొదలవుతుంది. యూరిక్ యాసిడ్ నియంత్రణలో ఉంటే, ఈ నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.

కొన్ని మూలికలు యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడంలో చాలా ప్రభావ వంతంగా పనిచేస్తాయి. యూరిక్ యాసిడ్‌ను వేగంగా నియంత్రించే అటువంటి ఆయుర్వేద మూలికలలో గుడుచి లేదా తిప్పతీగ ఒకటి. ఈ మూలికను ఉపయోగించడం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. యూరిక్ యాసిడ్ లక్షణాల నుంచి ఉపశమనం పొందడంలో కూడా సహాయ పడుతుంది. యూరిక్ యాసిడ్‌ను నియంత్రించ డంలో తిప్పతీగ వినియోగం ఎలా ప్రభావవంతంగా ఉంటుందో తెలుసుకుందాం.

**తిప్పతీగ యూరిక్ యాసిడ్‌ని ఎలా నియంత్రిస్తుంది:** తిప్పతీగని గిలోయ్ అని కూడా అంటారు. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఈ హెర్బ్ చాలా ప్రభావవంతంగా పనిచేస్తుందని రుజువు అయ్యింది. బ్లడ్ షుగర్ ని కంట్రోల్ చేయడంతో పాటు యూరిక్ యాసిడ్ ని కంట్రోల్ చేస్తుంది. గుడుచి తీసుకోవడం ద్వారా యూరిక్ యాసిడ్ వేగంగా నియంత్రించబడుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్న గుడుచి యూరిక్ యాసిడ్ లక్షణా లను తగ్గిస్తుంది. దీనిని ఉపయోగించడం ద్వారా, శరీరంలో వాపు, నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**గుడుచి ఎలా తీసుకోవాలి:** యూరిక్ యాసిడ్ నియంత్రణకు గుడుచి ఆకులను ఒక గ్లాసు నీటిలో నానబెట్టండి. ఈ నీళ్లను ఉదయాన్నే సగం వరకు ఉడికించాలి. ఈ నీటిని ఫిల్టర్ చేసి తర్వాత తాగాలి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగడం వల్ల యూరిక్ యాసిడ్ అదుపులో ఉంటుంది.



# గుండెపోటు బారిన యువకులు

బిజీ జీవనశైలితో ఆహారం సరైన సమయానికి తినకపోవడంతోపాటు, నిద్ర కూడా సరిగ్గా పోకపోవడం వల్ల ఎన్నో రోగాల బారిన పడతాం. ఫలితంగా గుండె జబ్బులు కూడా వచ్చే అవకాశం ఉంది. దీంతో వృద్ధులే కాకుండా యువకులు కూడా వీటి బారిన పడుతున్నారు. ఈ విషయాల న్నింటినీ దృష్టిలో ఉంచుకుని, గుండె సంబంధిత వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న వరల్డ్ హార్ట్ డే 2022 ని నిర్వహిస్తుంటారు. ఇటీవల గుండెపోటుతో కొందరు ప్రముఖులు మరణించడం మనం వినే ఉంటాం. అందుకే పెద్దవారికే గుండెపోటు వస్తుందన్న అపోహ ఇప్పుడు తొలగిపోయింది. ఏ వయసు వారైనా గుండె జబ్బులతో బాధపడవచ్చు. గుండె జబ్బులకు కొన్ని ప్రమాద కారకాలు ఉన్నాయి, ముఖ్యంగా ఊబకాయం, అధిక రక్తపోటు ఇవి యువతలో వేగంగా పెరుగుతున్నాయి. చెడు జీవనశైలి అలవాట్లు గుండె జబ్బులకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి.

గుండె జబ్బులు కేవలం మూడు కారకాలపై ఆధారపడి ఉంటాయి. అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ధూమపానం. కాబట్టి ఈ మూలకాల నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి ప్రయత్నించడం అవసరం.

**కౌమారంలో:** నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రస్తుతం స్థూలకాయం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా యువతలో ఎక్కువగా ఉన్నాయి. చాలా మంది యువకులు జంక్ ఫుడ్, అధిక నూనెతో చేసిన వాటిని తినడానికి ఇష్టపడుతున్నారు. ఇది వారి ఆరోగ్యానికి చాలా హానికరం.

ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. చిన్న వయస్సులోనే గుండెపోటుతో మరణించే అవకాశాలను పెంచుతోంది.

**గుండె జబ్బులకు దూరంగా ఉండాలంటే:**

ధూమపానం మానేయండి- ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే కాదు, గుండెకు కూడా హానికరం. మీరు ధూమపానం చేసే వారైతే, ఈ అలవాటును మానుకోండి.

మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోండి- మీరు అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ లేదా ఊబకాయం వంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతుంటే, నిపుణులైన వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందండి. తద్వారా గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. అలాగే సమయానికి మందులు వేసుకోవాలి.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. మీ ఆహారంలో గుండె-ఆరోగ్యకరమైన ఆహారాలను మాత్రమే చేర్చండి. ఉదాహరణకు ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, పప్పులు, బీన్స్, గింజలు, తక్కువ కొవ్వు పాల ఉత్పత్తులను ఉపయోగించవచ్చు.

# అన్నవాహికకు బలాన్ని చేకూర్చే ప్రోబయోటిక్ ఆహారాలు



ఆరోగ్య సంరక్షణ అనేది మనం తినే ఆహార పదార్థాలపై ఆధారపడి ఉంటుంది. మంచి జీర్ణక్రియ మరియు ఆరోగ్యం కోసం మనం తినే ఆహారాలపై కొంత శ్రద్ధ వహించాలి. శరీరం యొక్క పనితీరుకు ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ చాలా అవసరం. మానసిక ఆరోగ్యంలో ఆహారాలు పోషించే పాత్ర ఆరోగ్య సంరక్షణ అంతే ముఖ్యమైనది.

ఈ అవయవాలు ఆరోగ్య సంరక్షణ పరంగా ఆహారాన్ని వివిధ పోషకాలుగా విచ్ఛిన్నం చేస్తాయి. మంచి జీర్ణక్రియకు ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా అవసరం. దీనికి సహాయపడే కొన్ని ఆహారాలు ఉన్నాయి.

పెరుగు ఇందులో పెరుగు ముందంజలో ఉంటుంది. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ప్రతి ఒక్కరూ తీసుకోదగినది పెరుగు. కాబట్టి పెరుగును ఉపయోగించడం ద్వారా మీ గట్ ఆరోగ్యం మరియు జీర్ణ సమస్యలలో న హాయం వ డుతుంది. ఇందులో ప్రొబయోటిక్స్ లాక్టిక్ యాసిడ్ మరియు ప్రోటీన్ బైఫిబోబాక్టీరియా పుష్కలంగా ఉన్నాయి. ఈ రకమైన బ్యాక్టీరియా పాలను పెరుగులోకి పులియబెట్టింది. అంతే కాదు, పెరుగు క్యాల్షియం మరియు ప్రొటీన్లకు మూలం. కాబట్టి ఇది మీ ఆరోగ్యానికి సహాయపడుతుంది. పెరుగు జీర్ణాశయ ఆరోగ్యానికి మంచిది కాబట్టి, మనం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి పెరుగును ఉపయోగించవచ్చు.

క్యాబేజీతో చేసిన ఆహారం ఇది మనకు బాగా తెలిసిన విషయం కాదు. ఎందుకంటే సౌర్‌క్రాట్ క్యాబేజీని పులియబెట్టడం ద్వారా తయారుచేసే ఆహారం. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు ప్రొబయోటిక్స్ పెరుగుదలకు సహాయపడుతుంది. ఈ ఆహారం నిస్సందేహంగా మెరుగైన జీర్ణక్రియ మరియు ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. తరచుగా, మొదట మీ గొట్‌లోని బ్యాక్టీరియా ఎల్లప్పుడూ గొట్ ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిన అవసరం లేదు. ఈ ఆహారం గొట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది మరియు లైనింగ్‌ను కాపాడుతుంది.

సోయాబీన్ ఆహారాలు సోయాబీన్స్‌తో తయారుచేసిన ఆహారాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనిని మిసో అంటారు. ఇది ఒక సూప్. మీరు ఒక టేబుల్ స్పూన్ మిసో పేస్ట్‌ని కొంచెం నీటితో కలపడం ద్వారా మిసో సూప్ తయారు చేయవచ్చు. మిసో పేస్ట్ తెలుపు, పసుపు మరియు ఎరుపు వంటి వివిధ రంగులలో వస్తుంది. ఇది మీలో ప్రొబయోటిక్ ఉత్పత్తి మరియు ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఇది తాపజనక ప్రేగు వ్యాధి మరియు ఇతర జీర్ణ వ్యవస్థ సమస్యల ప్రమాదాన్ని తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

ఊరగాయలలో ప్రొబయోటిక్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది మీ ఆరోగ్యానికి చాలా సహాయపడుతుంది. అయితే పచ్చిమిర్చి ఎక్కువగా తినడం మంచిది కాదన్నది నిజం. కానీ వెనిగర్ తో ఇటువంటి ఆహారాలు ప్రొబయోటిక్స్ యొక్క ప్రయోజనాలను పెంచుతాయి. కానీ ఆహారంలో పచ్చళ్లను చేర్చుకోవడం వల్ల తరచుగా ఆరోగ్యకరమైన గొట్ బ్యాక్టీరియా ఫీడ్ అవుతుంది. ఇది మలబద్ధకం మరియు అతిసారం యొక్క మీ లక్షణాలను తగ్గించడంలో సహాయ పడుతుంది. ఇది కాకుండా, పులియబెట్టిన ఆహారాలకు దూరంగా ఉండటం చాలా అవసరం. ఆహారంలో పాలు మరియు ఇతర పులియబెట్టిన ఆహారాలను క్రమం తప్పకుండా చేర్చడం ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థ మరియు ప్రేగుల ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

# ఉదయం అల్పాహారంగా తినకూడని 5 ఆహార పదార్థాలు



మెరుగైన ఆరోగ్యం అనేది చాలా అవసరం. ఆరోగ్యంగా ఉండాలంటే తినే ఆహార పదార్థాలు, జీవనశైలి రెండూ బాగుండాలి. ఏ ఒక్కటి చెడినా అనారోగ్యం వెంటాడుతుంది. ముఖ్యంగా కొన్ని రకాల ఆహార పదార్థాల్ని ఉదయం వేళ తీసుకోకూడదు. లేకపోతే ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

ప్రతిరోజూ ఆరోగ్యం లేదా ఫిట్నెస్ అనేది ఉదయం తీసుకునే ఆహారంతోనే ప్రారంభమౌతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ బాగుంటే అన్నీ బాగుంటాయి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహార పదార్థాల్ని ఉదయం వేళల్లో తీసుకోకూడదు. ఉదయం కడుపు ఖాళీగా ఉంటున్నందున. ఆ పరిస్థితుల్లో ఏది తిన్నా సరే నేరుగా కడుపు లోపలి భాగాలపై పడుతుంది. ఫలితంగా కడుపులో మంట, కడుపు నొప్పి, ఛాతీలో మంట, అజీర్ణం వంటి సమస్యలు ఎదురౌతాయి. ఉదయం వేళ ఏం తినకూడదో చూద్దాం.

ఉదయం వేళల్లో మసాలా లేదా ఫ్రైడ్ పదార్థాలు తినకూడదు. దీంతో కడుపులో మంట, అజీర్తి వంటి సమస్యలు తలెత్తుతాయి. అంతేకాకుండా కడుపు లేదా ఛాతీ బరువుగా అన్పించి ఇబ్బంది కలుగుతుంది. ఫైబర్ పదార్థాలు కడుపుకి మంచివే. కానీ ఎక్కువ మోతాదులో తీసుకుంటే మాత్రం నష్టం చేకూరుస్తాయి. ఫలితంగా కడుపులో నొప్పి, కడుపు పట్టేయడం వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే పరిమిత మోతాదులోనే ఫైబర్ పదార్థాలు తీసుకోవాలి.

ప్రతిరోజూ ఉదయం లేవగానే కొంతమందికి కాఫీ లేదా టీ తాగుతుంటారు. కానీ దీనివల్ల శరీరానికి నష్టం కలుగుతుంది. ఛాతీలో మంట, డీహైడ్రేషన్ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఉదయం పరగడుపున నీళ్లు తాగడం చాలా మంచిది. కానీ చల్లని నీళ్లు అస్సలు తాగకూడదు. దీనివల్ల జీర్ణ సమస్యలు ఎదురై ఏం తిన్నా సరే కడుపులో అజీర్ణం మొదలవుతుంది.

ఉదయం పరగడుపున ఆల్కహాల్ తీసుకోవడం పూర్తిగా ప్రమాదకరం. ఇది నేరుగా మీ లివర్‌పై ప్రభావం చూపిస్తుంది. మీ రక్తంలో ఆల్కహాల్ వేగంగా వ్యాపిస్తుంది. పైన సూచించి నవన్నీ కేవలం సురక్షితంగా ఉండేందుకు మాత్రమే.

# ఆంగ్ల (ఆంధ్ర) ప్రదేశ్

ఓసారి ఒక నర్తకీమణి శ్రీ కృష్ణ దేవరాయల వారి ఆస్థానానికి వెళ్ళి మహారాజా నేను ఎనిమిది భాషల్లో పాడుతూ నృత్యం చెయ్యగలను. అయితే అంతా అయ్యాక అందులో నా మాతృ భాష ఏదో సరిగ్గా చెప్పగల వారెవరైనా ఉన్నారేమో చూద్దాం అందిట.

సరేనని ప్రభువులు ఆమె కార్యక్రమం ఏర్పాటు చేశారు. బ్రహ్మాండమైన ఆ కార్యక్రమం తరవాత ఆ నర్తకీమణి ఒక ఉచితాసనం మీద సేద తీరుతుండగా, రాయల వారు ముందుగా అష్టదిగ్గజాలను అడిగారుట. అప్పుడు పెద్దన్నగారు పెదవి విరిచారుట. తిమ్మన గారు కిమ్మన లేదుట.

యథాప్రకారం రాయల వారు తెనాలి రామకృష్ణునికి సైగ చేయగా, వారు లేచి సాలోచనగా ఆ నర్తకీమణి ముందు నుంచి నడిచి వెళుతూ, ఆమె బొటన వేలు మీద కాలేసి కసిక్కున తొక్కారుట! అప్పుడా నర్తకీమణి "యూ బ్రూట్, కాంట్ యూ సీ వాట్ యూ ఆర్ డూయింగ్?" అని కోపగించుకుందిట.

యథా ప్రకారం రాయల వారు "ఏమి రామకృష్ణా! ఏమిటిది?" అని గద్దించారుట.

అప్పుడు రామకృష్ణుడు "మన్నించండి మహారాజా, ఈ నర్తకీమణి అచ్చమైన తెలుగమ్మాయి. ఆ విషయం తెలుసుకోడానికే ఇలా చెయ్యవలసొచ్చింది" అన్నాట్ట. అపుడా నర్తకి "అయ్, నిజవేఉనండి! అయ్ బాబోయ్, ఎలా కనిపెట్టేసారండీ" అందిట! అపుడు సభనుద్దేశించి రామకృష్ణుడు "ఎవరైనా ఏదైనా హఠాత్ సంఘటన జరిగినా, దెబ్బ తగిలినా, ఆశ్చర్యాన్ని, బాధని వారి మాతృ భాషలో వ్యక్తం చేస్తారు. కానీ అటువంటి సమయంలో కూడా ఇంగ్లీషులో మాట్లాడేవారు తెలుగువారే!

కన్నతల్లిని, ఉన్న ఊరుని, మాతృభాషని మరువకండి.
-మాష్టారు

# మానవ శరీరం గురించి అద్దిరిపోయే విషయాలు

మన కడుపులో ఉండే ఆమ్లము రేజర్ బ్లేడ్‌లను కూడా కరిగించగలదు.

మనం రోజుకి సగటున 40 నుండి 100 వెంట్రుకలు కోల్పోతున్నాం.

మన ఒక్కో వెంట్రుక 3 నుండి 7 సంవత్సరాల వరకు పెరుగుతూనే ఉంటాయి.

తర్వాత అవి రాలిపోయి వాటి స్థానంలో వేరేవి పెరుగుతాయి

ఒక్క అంగుళం చర్మం మీద 3 కోట్లకు పైగా బాక్టీరియా ఉంటుంది.

రోజుకి మన గుండె ఉత్పత్తి చేసే శక్తితో ఓ సాధారణ ట్రక్ ని 30 కిలో మీటర్ల వరకు నడిపించవచ్చు.

లేవకుండా ఒక మనిషి నిద్రించిన రికార్డు 11 రోజులు.

90 శాతం కి పైగా జబ్బులు స్ట్రెస్ వల్లనే అని తేలింది.

శరీరం నుండి తల వేరు చేసినా.. తల 15 సెకన్ల వరకు స్పృహ కోల్పోదు.

మీరు పడుకునే గది ఎంత చల్లగా ఉంటే మీకు పీడ కలలు వచ్చే అవకాశాలు అంత పెరుగుతాయి.

నిద్రించే సమయంలో మన వాసనా పీల్చే భావం పనిచేయదు.

మనవ శరీరంలో ఉన్న డిఎన్ఎ మరియు అరటిపండులో ఉన్న డిఎన్ఎ 50 శాతం కలుస్తాయి.

మనం తిన్నది అరగడానికి మన శరీరంలో ఏవైతే సహాయ పడతాయో చనిపోయిన 3 రోజులకి అవే మనల్ని తినడం మొదలపెడతాయి.

గుండె పోటు వల్ల చనిపోయే వారిలో 20 శాతం మంది సోమవారం నాడే చనిపోతారు.

7 గంటల కన్నా తక్కువ నిద్రిస్తే త్వరగా చనిపోతారు.

వేలి ముద్రలు ఉన్నట్టే నాలుక ముద్రలు కూడా ఒకరితో ఒకరికి పోలిక లేకుండా ఉంటాయి.

ఒకవేళ మన కళ్ళు కెమెరా అయితే 576 మెగా పిక్సెల్స్ ఉన్న కెమెరాలా ఉండేది.

మనిషి కన్నుని తయ్యారుచేయాలంటే కొన్ని లక్షల కోట్లు కర్చవుతుందట.

మన నోరు 100 కోట్లకు పైగా రుచులను గుర్తించగలదు.

మీకు 60 ఏళ్ళు వచ్చే సరికి నోటిలో ఉండే టేస్ట్ బడ్స్ సగానికి పైగా చనిపోతాయి.

మీకు ఎంత ఎక్కువ ఐక్యూ ఉంటె.. అన్ని కలలుగంటారు.

మన కాళ్ళ గోర్లకన్నా చేతి గోర్లు 4 రెట్లు త్వరగా పెరుగుతాయి.

చింపాంజీ శరీరం పై ఉన్నన్ని వెంట్రుకలే మన శరీరం పై కూడా ఉంటాయి. కాకపోతే మనవి చాలా సన్నగా ఉంటాయి.

మన శరీరం 30 నిమిషాలలో ఉత్పత్తి చేసే వేడితో 114 లీటర్ల నీటిని వేడి చేయవచ్చు.

మన చర్మం నిమిషానికి 50000 సెల్స్ ని వదిలేస్తుంది. అంటే జీవిత కాలంలో అది 18 కిలోలనమాట.

మీ బెడ్ పై ఉండే దుమ్ములో సగానికి పైగా మీ చర్మందే.

మన బ్రెయిన్ 25 వాట్స్ విద్యుత్ ని ఉత్పత్తి చేస్తుంది. ఈ పవర్ తో ఓ బుల్బ్ ని వెలిగించవచ్చు.

మీకు 40 ఏళ్ళు వచ్చే వరకు మీరు ఎదుగుతూనే ఉంటారు.

మన బ్రెయిన్ పగటి పూటకన్నా రాత్రి పూటనే చురుకుగా పనిచేస్తుంది.

ఒక సంవత్సరంలో 15000 కలలుగంటారట.

మీరు వింటున్న మ్యూజిక్ కి తగ్గట్టుగా మీ గుండె కొట్టుకోవడం ప్రారంభమవుతుంది.

మన శరీరం ఒక అధ్భుత సృష్టి అని నమ్మండి. దానిని హాని పరచడం మానుకోండి.

మీరు ఈ పోస్టుని అందరికి పంపండి. వాళ్ళు చాల హ్యాపీ గా ఫీల్ అవుతారు.

# వెల్లంకిలో ఆరోగ్య సురక్ష



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): UPHC భీమిలి పరిదిలో గల వెల్లంకి లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖ పట్నం వారు, సందర్శించి పలు సూచనలు చేశారు. పేషెంట్‌లతో సంభాషించి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇవి గ్రామీణ ప్రాంతం ఐన భీమిలి ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వెల్లంకి మరియు పట్టణ ఆరోగ్య కేంద్రంలలో గల 22 సచివాలయాలలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలో OP సాయంత్రం 06:00 గంటల వరకు 636 మంది, పట్టణ ప్రాంతంలో 5537 మందికి మొత్తం 6173 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసిన OPలో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి. జగదీశ్వర రావు తెలియచేశారు. ఈ వైద్య శిబిరాల్లో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, బి.నాగభూషణం, MPHEO, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జనంలోకి టీడీపీ.. ఇటు పోరు-అటు ప్రచారం

టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు, జైలు దరిమిలా.. ఒకింత ఆవేదనలో కూరుకుపోయిన ఆ పార్టీ ఇప్పుడు పుంజుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. త్వరలోనే జనంలోకి టీడీపీ నినాదంతో పార్టీ కీలక నాయకులు ప్రజల్లోకి వెళ్లనున్నారు. టీడీపీ అధినేత అక్రమ అరెస్టు, అరాచక పాలన వంటి వాటిని ప్రజలకు వివరించేలా ఈ కార్యక్రమాలు ఉండనున్నాయి. దీనికి సంబంధించి టీడీపీ యువ నాయకుడు, మాజీ మంత్రి నారా లోకేష్ తాజాగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

ప్రస్తుతం చంద్రబాబుకి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా నే కాకుండా, ఇతర రాష్ట్రాల్లోను, విదేశాల్లో కూడా ఉద్యమాలు జరుగుతున్నాయని నారా లోకేష్ చెప్పారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని మరోసారి నిరూపించారని అన్నారు. అయితే.. ఇప్పుడు ప్రజల్లోకి వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందనినారా లోకేష్ వెల్లడించారు. చంద్రబాబు అరెస్టుతో తీవ్ర ఆందోళనకి గురై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనతో 157 మంది చనిపోయారని, ఆ కుటుంబాలకు మనం అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

టీడీపీ అధినేత అక్రమ అరెస్టుపై అనేక సందేహాలు ప్రజల్లో ఉన్నాయని, వాటినివివరించేందుకు కార్యకర్తలు సైతం ప్రజల్లోకి వెళ్లాలని నారా లోకేష్ పిలుపునిచ్చారు. అదేసమయంలో ఒక్క ఛాన్స్ ఇస్తే మీ జీవితాలు మార్చేస్తా అంటే ప్రజలు 151 సీట్లు ఇచ్చారని, 151 కూడా ఆయనకి సరిపోలేదు. టిడిపి నుండి నలుగురు ఎమ్మెల్యేలను చేర్చుకున్నాడని, అందరూ ఆయన కేంద్రం మెడలు వంచుతాడు, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాడు, ప్రజల జీవితాలు మారిపోతాయి అని అనుకున్నారని, కానీ అలాంటిదేమీ జరగలేదని.. ఈ విషయాన్ని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని నారా లోకేష్ చెప్పారు.

ఈ నాలుగున్నరేళ్లో రాష్ట్రంలో ఒక్క రోడ్డు వెయ్యలేదని, ఒక్క సాగునీటి ప్రాజెక్టు కట్టలేదని, ఒక్క కంపెనీని కూడా తీసుకురాలేదని ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణా జలాల పై మన రాష్ట్రం హక్కు కోల్పోతుంటే పట్టించుకోవడం లేదన్నారు. సైకో జగన్ కక్ష సాధింపు మాత్రమే ఎజెండా గా పెట్టుకొని పనిచేస్తున్నాడని, దీనివల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని కూడా ప్రజలకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఇళ్లు కట్టకపోతే రద్దు చేయండి



విజయనగరం: మంజూరైన ఇళ్లు కట్టుకోకపోతే రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. అవసరమైతే పట్టాలను కూడా రద్దు చేస్తామని అన్నారు. కొంతమంది లబ్దిదారులు పునాదులు వేసి వదిలేశారని, పని ఆపేస్తే అది ఏ స్టేజ్‌లో ఉన్నా రద్దు చేస్తామని స్పష్టం చేశారు. రద్దు చేసిన ఇళ్లను అర్హులకు అందజేయాలని సూచించారు.

ఎంపిడిఓలు, ఎంఇలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమినిటీస్ సెక్రటరీలతో శనివారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్న ఇళ్ల నిర్మాణం, ప్రాధాన్యతా భవనాలు, జనగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షించారు. ఆయా మండలాల ప్రగతిపై ప్రశ్నించారు. వారం వారం లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. నవంబరు నాటికి మంజూరైన ఇళ్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణానికి ముందుకు రాని లబ్దిదారుల ఇళ్లను, ఇళ్ల పట్టాలను కూడా రద్దు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమినిటీ సెక్రటరీలు ఇళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షించి, ప్రతిరోజూ ప్రగతిని నమోదు చేయాలని సూచించారు. జగనన్న కాలనీల్లో విద్యుత్, త్రాగునీటి సరఫరాపై దృష్టి సారించాలని అన్నారు.

ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తయిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్ నెస్ సెంటర్లను వెంటనే ప్రారంభించాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల సంఖ్య పట్టణాల్లో పెరిగిందని, ఆ మేరకు షెడ్యూల్‌ను తయారు చేయాలని సూచించారు. ఈ క్యాంపుల గురించి వలంటీర్లు, ఇతర సిబ్బంది ద్వారా ఇంటింటికీ విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రతీ సురక్ష శిబిరంలో ఇద్దరు పిహెచ్‌సి డాక్టర్లు, ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేసిన రోగులను పర్యవేక్షించి, వారికి నవంబరు 15 లోగా తదుపరి వైద్య చికిత్సను అందించాలన్నారు. ఆరోగ్య శ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడంతోపాటు, తమ పేర్లను యాప్‌లో రిజిష్టర్ చేసుకొనేవిధంగా చూడాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, డిపిఓ నిర్మలాదేవి, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పండగ వేళ ప్రత్యేక బాదుడు



దసరా అయిపోవచ్చింది. స్వస్థలాలకు, బంధువుల ఇళ్లకు రాకపోకలు ఊపందుకున్నాయి. ఇక సద్దుమణగబోతున్న తరుణంలో, ప్రయాణాల తాకిడితో విమాన, రైలు, బస్సు, ఇతర ప్రైవేటు సర్వీసులకు గిరాకీ ఏర్పడింది. ముందస్తు ప్రణాళికతో టికెట్లు రిజర్వేషన్ చేయించుకున్న వారికి కొంత ఉపశమనం కలుగుతున్నా అప్పటికప్పుడు పెట్టుకున్నవారికి మాత్రం ధరల దరువు తప్పడం లేదు.

ఆర్టీసీ గతంలో 50 శాతం అదనపు వసూళ్లతో ప్రత్యేక సర్వీసులు నడిపేది. గత రెండేళ్లుగా సాధారణ ఛార్జీలతోనే పండగ వేళ బస్సులు నడుపుతోంది. మిగిలిన ప్రజారవాణా వ్యవస్థలు మాత్రం డిమాండ్ ఆధారంగా ప్రయాణికులపై ధరల మోత మోగిస్తున్నాయి. ప్రస్తుతం కొన్ని ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు విమాన సర్వీసుల టికెట్ ధరలకు మించి టికెట్ల రూపంలో వసూలు చేస్తున్నాయి. రవాణా శాఖ మాత్రం ఇంతవరకు తనిఖీలకు ఉపక్రమించలేదు.

**భారంగా మారి..**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రిజిస్టర్డ్ ఆలిండియా పర్మిట్ ట్రావెల్స్ 61 ఉన్నాయి. దూర ప్రాంతాలకు ఇక్కడ నుంచి 30 బస్సులు తిరుగుతుంటే ఈ జిల్లాల మీదుగా తిరుగుతున్న ఇతర ప్రాంతాల సర్వీసులు 80 వరకు ఉన్నాయి. ఆర్టీసీ దూరప్రాంతాలకు 25 నుంచి 30 వరకు ప్రత్యేక బస్సులు నడుపుతోంది. వీటికి సాధారణ ఛార్జీలు వసూలుచేస్తున్నా ప్రైవేట్‌లో ప్రయాణం భారంగా మారింది.

కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం, రావులపాలెం, తుని, పెద్దాపురం, పిఠాపురం, సామర్లకోట, యానాం తదితర ప్రాంతాల నుంచి ప్రైవేటు బస్సులు దూరప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నాయి. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాలకు ఈ సేవలు ఉన్నాయి. కొన్ని ట్రావెల్స్ అన్‌లైన్ ధరలకు, బయట కౌంటర్లలో ధరలకు పొంతనే ఉండడం లేదు. ఆన్‌లైన్‌లో టికెట్లు అయిపోయినట్లు చూపుతూ బయట అడిగినంత చెల్లించిన వారికి మాత్రం సీటు కేటాయిస్తున్నారు.

**లోపాలు పట్టవు**

దసరా, సంక్రాంతి వంటి పండగ సీజన్లలో అదనపు ఛార్జీల వసూళ్లపై రవాణా శాఖ ఏటా నిఘా ఉంచేది. గత కొన్నేళ్లుగా ఆ స్థాయిలో చర్యలు లేవు. ప్రత్యేక డ్రైవ్‌లూ సమర్థంగా సాగడంలేదు. ఉమ్మడి జిల్లా నుంచి దూర ప్రాంతాలకు వెళ్తున్న.. అటు నుంచి ఇటు వస్తున్న వాహనాల్లో అధిక ఛార్జీల వసూళ్లు, సరకు రవాణా, బస్సుల్లో రాకపోకలు సాగించే వారి చిరునామాలు సేకరించకపోవడం వంటి లోపాలను గతంలో గుర్తించేవారు. ఇప్పుడవేవీ లేవు.

**చెక్‌పోస్టుల్లో తనిఖీలు**

అన్నవరం చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ చేస్తున్నాం. సరిహద్దులోని బస్సు బయలుదేరే ప్రారంభ ప్రాంతం వద్ద.. గమ్యస్థానానికి చేరుకునే ముగింపు ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్‌లు ఉంటాయి. ఈ సీజన్‌లో ప్రస్తుతానికి ఫిర్యాదులేమీ రాలేదు. అధిక ఛార్జీల అంశం ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం. అతిక్రమణలు ఉంటే చర్యలు తీసుకుంటాం. ప్రైవేటు బస్సుల యజమానులు అధిక ఛార్జీలు వసూలు చేసినట్లయితే ట్రావెల్స్ పేరు, బస్సు నంబరు, రూటు వివరాలతో కూడిన సమాచారాన్ని 91542 94314 నంబరుకు సమాచారం అందించాలి.

విశాఖసమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

# డాక్టర్లను అభినందించిన మున్సిపల్ చైర్ పర్శన్ రమాకుమారి



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకై ఉన్నతంగా ఆలోచించి అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు చేరువచేసి వారు పూర్తి ఆరోగ్యంగా ఉండాలని ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో యలమంచిలిలో గల ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు తమ వంతు సహకారాన్ని అందించి ప్రజలకు వైద్యం అందించినందుకు యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్శన్ పిల్లా రమాకుమారి, మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా, పట్టణ ప్రణాళికా అధికారి శ్రీలక్ష్మిలతో కలిసి బహుమతులు అందజేసి డాక్టర్లను అభినందించారు.

# 23న తిరుపతికి నారా భువనేశ్వరి




తిరుపతి: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఈనెల 23న తిరుపతికి చేరుకోనున్నారు. 24న తిరుమలకు వెళ్లి శ్రీవారి దర్శనానంతరం నారావారిపల్లికి వెళ్లనున్నారు. నారావారి పల్లెలో కులదైవం నాగాలమ్మకు, గ్రామ దేవత దొడ్డి గంగమ్మకు పూజలు చేయనున్నారు. అలాగే ఎన్టీఆర్ విగ్రహానికి, చంద్రబాబు తల్లిదండ్రులు నారా ఖర్జూరపు నాయుడు, అమ్మణ్ణమ్మల సమాధులకు నివాళిలర్పిస్తారు. 25న చంద్రగిరిలో జరిగే 'నిజం గెలవాలి' తొలి బహిరంగ సభలో నారా భువనేశ్వరి పాల్గొంటారు.

కాగా టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించడంతోపాటు, సీఎం జగన్ ప్రజావ్యతిరేక పాలనను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ నడుంబిగించింది. టీడీపీ సానుభూతిపరుల ఓట్లను జాబితాల నుంచి తొలగించడం, అనర్హత ఓట్లను చేర్పించడంపై పార్టీ పోరు సాగించనుంది. ఇక, చంద్రబాబు అరెస్టుతో మానసికంగా కుంగిపోయి మృతి చెందిన కుటుంబాలకు పార్టీ అండగా నిలవనుంది. ఈ మేరకు మూడు కార్యక్రమాల ద్వారా త్వరలోనే ప్రజల్లోకి వెళ్లేలా టీడీపీ ప్రణాళికలు సిద్ధం చేసింది. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో ఆయా కార్యక్రమాలను ఖరారు చేశారు. చంద్రబాబు తనయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వీటిని ప్రకటించారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఈ నెల 25 నుంచి 'నిజం గెలవాలి' పేరుతో పర్యటించనున్నారు. వారానికి రెండు మూడు నియోజక వర్గాల్లో ఆమె పర్యటన ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. చిన్న చిన్న సభలు, సమావేశాల్లో కూడా ఆమె పాల్గొంటారు. భువనేశ్వరి ప్రజాక్షేత్రంలోకి రావడం ఇదే ప్రథమం.

# ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో ........!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)

నూకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

అదే విధంగా దేశంలోని హిందువులందరినీ మతం మార్చడానికి వీలుగా మైనార్టీలకు అగ్రస్థానం ఇచ్చి మత ప్రచారాలకు, మత మార్పిడులకు అనుకూలంగా రాజ్యాంగాన్ని, ప్రభుత్వ విధానాలను రూపొందించుకున్నాం.

అది ఎలా అంటారా? సామ్యవాదం, సెక్యులర్ పదాలను రాజ్యాంగంలో చొప్పించి మెజార్టీల హక్కులను హరించారు.

మైనార్టీలకు దేశంలోని పౌరులందరితోపాటు అన్ని రకాల హక్కులు సమానంగా కల్పిస్తూ, మైనార్టీలకు ప్రత్యేక హోదా, ప్రత్యేక చట్టాలు, ప్రత్యేక న్యాయ వ్యవస్థ ఇవ్వడం వల్ల మెజార్టీల కంటే మెనార్టీలకు ఇంకా ఎక్కువ హక్కులు, ప్రత్యేకతలు రాజ్యాంగం కల్పించిందంటే కుట్రకోణం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఎక్కడైనా మెజార్టీ ప్రజలు సంఖ్యాపరంగా ఎక్కువ ఉండటం వల్ల మరియు వారు ఆ దేశానికి ప్రధాన వారసులవడం వల్ల మైనార్టీలకంటే ఎక్కువ హక్కులు ఉంటాయి. ఉండాలి కూడా.

కానీ! మనదేశంలో అందుకు భిన్నంగా ఉంది. వాటిని అందరూ అర్థం చేసుకోవాలి. మన రాజ్యాంగంలో పౌరులకు మత స్వేచ్ఛ ఇచ్చారు. అంటే దాని అర్థం ఎవరు ఏ మతమైనా ఆచరించుకోవచ్చు. కానీ! దాని అర్థం మతప్రచారాలు, మత మార్పిడులు యధేచ్ఛగా చేసుకోమని కాదు కదా! ఒక్కసారి ఆలోచించండి.

మత ప్రచారాలు, మత మార్పిడులు ఎందుకు?

ఈ అనుమానం ఎంతోమందికి వస్తుంది. సాధారణంగా మనం వ్యాపార ప్రకటనలను, ప్రచారాలను చూస్తూ ఉంటాము. ఆ కంపెనీల వారు ఎందుకు వారి ఉత్పత్తులను ప్రచారం చేసుకుంటూరు?

అంటే వారి వ్యాపారం బాగా జరగటానికి, అమ్మకాలు ఎక్కువ జరిగితే లాభాలు ఎక్కువ వస్తాయి, కాబట్టి ప్రచారం చేస్తారు. అది వ్యాపారం! మరి మత ప్రచారాలు చేస్తే ఏమిటి లాభం?

సాధారణంగా ఆలోచిస్తే ఏ విధమైన లాభాలు ఉండవు. ఎవరు ఏ మతసిద్ధాంతాలను ఆచరించినా ఇంకొకరికి వచ్చే ప్రయోజనం ఏముంటుంది? మతం అన్నది వారి వ్యక్తిగతం కదా!

మరి అయితే! ఎందుకు మత ప్రచారాలు చేస్తున్నారు. మత మార్పిడులకు పాల్పడుతున్నారు. అనే సందేహం కలుగకమానదు.

లోతుగా ఆలోచిస్తేనే మర్మం అర్థమవుతుంది. ఒక్కమాట చెప్పండి - ఈ దేశంపైకి ముస్లిమ్‌లు దండెత్తి ఇక్కడకు వచ్చేవరకు భారతదేశంలో ముస్లిమ్‌లు లేరు కదా? అలాగే బ్రిటీష్, డచ్, పోర్చిగీస్, ఫ్రెంచ్ వారు వ్యాపారం నిమిత్తం ఈ దేశానికి రావటానికి ముందు ఈ దేశంలో క్రైస్తవులు లేరు కదా? అంటే ఈ దేశంలో ఉన్నవారంతా ఎవరు? హిందువులే కదా! మరి అయితే క్రైస్తవ, ఇస్లామ్ మతాలు ఎందుకు హిందువుల మతాన్ని మారుస్తున్నాయి.

అందుకు వారు చెప్పే సమాధానం ఏమిటో మీకు తెలుసా? ఎంతో హాస్యాస్పదమైనది మరియు ఎంతో అభ్యంతరకరమైనది అలాగే వ్యతిరేకించవలసినది.

హిందూ మతం చెడ్డది. హిందూ దేవీదేవతలు సైతాన్‌లు విగ్రహారాధన తప్పు అని వాళ్ళ బైబిల్, ఖురాన్‌లు చెప్పాయంట. విగ్రహారాధన చేసే వాళ్ళను కాఫీర్‌లని వాళ్ళను కొట్టి చంపమని వారి మతం చెపుతోందంట. వారి సువార్తలు అందరికీ అందించాలంట.

ఇవన్నీ ఎందుకు? ఈ విధంగా హిందూ దేవీదేవతలను దూషిస్తూ, వారి మతాన్ని ప్రచారం చేస్తున్నారు. వారు చెప్పే విషయం ఏమిటో తెలుసా?

మనందరినీ ఉద్ధరించడానికట. అంటే! ఒక క్రైస్తవుడు తన చుట్టూ ఉన్న హిందువులకు వారి మతాన్ని ప్రచారం చేయాలట ఇదేమిటని ప్రశ్నిస్తే వారు చెప్పే సమాధానం ఏమంటే వారు మంచి చెపుతారంట, మంచి చెప్పడానికే ప్రభువు పంపాడంట, అందుకే వారు ప్రభువుని నమ్ముకున్నారంట.

'లవ్ జిహాద్' అనే ఉన్మాదోద్యమంతో ముస్లిం అబ్బాయిలకు విచ్చలవిడిగా డబ్బులు సమకూర్చి, హిందూ అమ్మాయిలను లక్ష్యంగా చేసుకొని, ప్రేమ పేరుతో అమ్మాయిలను లోబరుచుకొని అయితే భార్యలలో ఒకరిగా, లేకపోతే కొంతకాలం వాడుకొని తరువాత ఆ అమ్మాయి ద్వారా సంక్రమించే ఆస్తులు లాక్కుని, వదిలివేయడం లేక వారిని బానిసలుగా చేయడం, విదేశాలకు అమ్మేయడం వంటి వికృత కార్యక్రమాలు చేస్తున్నారు. ఇంత చేస్తున్నా కూడా హిందువులలో చైతన్యం కాని, ప్రతిఘటన కాని లేదు. పూర్వకాలంలో ఇలా అమ్మాయిలను ముస్లింలు ఎత్తుకుపోతున్నారనే మన దేశంలో బాల్య వివాహాలు, సతీసహగమనం, స్త్రీలను పాఠశాలలకు పంపకపోవడం వంటి ఆచారాలు వచ్చాయి.

క్రైస్తవ, ఇస్లామ్ మతాలు ఈ దేశంలో యధేచ్ఛగా మత మార్పిడులకు పాల్పడవచ్చు . అది వారి హక్కులా భావిస్తారు. అదే మతం మారినవారు ఎవరైనా తిరిగి వారి మతంలోకి వస్తే ఈ దేశంలో మత స్వేచ్ఛ లేదని బలవంతంగా వారి మతంలోకి తిరిగి తెచ్చుకుంటున్నారని ఆ రెండు మతాలకు చెందినవారు, మీడియా సహకారంతో దుమ్మెత్తిపోస్తూ అంతర్జాతీయ వేదికలపై మత సహనం, మతసామరస్యం గురించి మాట్లాడుతున్నారు. ఇందుకు మన దేశంలోని కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు తెగ మద్దతిస్తున్నాయి.

చూసారా! ఎంత అన్యాయమో ఇక్కడి హిందువులను బలవంతంగా ప్రలోభాలతో మతం మారుస్తున్నది వారు. ఎవరైనా తప్పు తెలుసుకొని పశ్చాత్తాపంతో తిరిగి హిందూమతంలోకి వస్తూ ఉంటే నానాయాగీ చేయడం ఎంతవరకూ సమంజమో ఆలోచించండి.

పాపం మాయగాళ్ళ ఉచ్చులో పడిపోయి హిందూమతాన్ని వీడిన మన సోదరులే క్రైస్తవంలోకి, ఇస్లాంలోకి వెళ్ళిన తరువాత ప్రచారకులుగా, మతోన్మాదులుగా మారిపోతున్నారు. హిందూ ధర్మంపై విషం చిమ్ముతున్నారు.

వారికి సూటి ప్రశ్న?

మీ మత ప్రచారాలన్నీ దేనికోసం? మతం మార్చడానికే కదా! మతం మారితే మీకు ఏమి వస్తుంది? ఈ హిందువులందరూ క్రైస్తవులో, ముస్లీమ్‌లో అయిపోతారు. **(మిగతా రేపటి సంచికలో)**

# 3.64 శాతం డీఏ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది

**అమరావతి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వైసీపీ ప్రభుత్వం దసరా కానుక ఇచ్చింది. డీఏ విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగుల సమావేశంలో సీఎం జగన్ ప్రకటన మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. 3.64 శాతం డీఏ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2022 జూలై ఒకటో తేదీ నుంచి డీఏ అమల్లోకి వస్తుంది. ఉద్యోగులకు వారి బేసిక్ పేలో 22.75 శాతం నుంచి 26.39 శాతానికి పెంచిన కరువు భత్యాన్ని 2022 జూలై 1 నుంచి అమల్లోకి తీసుకొస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి ప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.



















(మొదటి పేజీ తరువాయిలు)

## ప్రొద్దుటూరులో 300 కేజీల బంగారం సీజ్

ప్రొద్దుటూరులో రెండు వేలకు పైగా బంగారం, స్వర్ణకారుల దుకాణాలు ఉన్నాయి. ఐటీ అధికారుల తనిఖీలతో మిగతా బంగారం వ్యాపారుల్లో ఆందోళన మొదలైంది. తనిఖీలు తమ వరకు వస్తాయన్న ఆందోళనతో బంగారం, స్వర్ణకారులు దుకాణాలను మూసివేశారు. దసరా పండుగ సమయంలో బంగారం దుకాణాలన్నీ మూత పడటంతో కొనుగోలుకు వచ్చిన వినియోగదారులు నిరాశ చెందారు.

## దూసుకొస్తోన్న పెను తుఫాన్

జామున సలాలా- అల్ ఘైదా మధ్య తీరాన్ని దాటుతుందని అంచనా వేసింది ఐఎండీ.

దీని ప్రభావం భారత్‌పైనా ఉండబోతోంది. మహారాష్ట్ర, గుజరాత్‌లల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. దీని ప్రభావం వల్ల ఇప్పటికే ఈ రెండు రాష్ట్రాల్లో కొన్ని చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఈ నెల 25వ తేదీ నాటికి వర్షాల తీవ్రత మరింత పెరుగుతుందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

అదే సమయంలో- బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది క్రమంగా వచ్చే 12 గంటల వ్యవధిలో అల్పపీడనం మారుతుందని ఐఎండీ వెల్లడించింది. దీని ప్రభావంతో ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లల్లో ఓ మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

### ఆంధ్ర వైద్య కళాశాల వందేళ్ల వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

కాలంలో పనులను పూర్తి చేసి వేడుకల నిర్వహణ నాటికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కృషి చేసి పర్యటన విజయవంతం చేయాలని చెప్పారు. ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. బుచ్చిరాజు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. అశోక్ కుమార్ తదితర వైద్యాధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఇప్పటివరకు జరిగిన పనుల గురించి ఆరా తీశారు. కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్, ప్రణాళిక గురించి అడిగి తెలుసుకున్నారు.

ఆయనతో పాటు జీవీఎంసీ కమిషనర్, ఆర్డీఓ, ఆంధ్ర వైద్య కళాశాల, కేజీహెచ్ వైద్యాధికారులు, ఇతర విభాగాల అధికారులు తదిరులు ఉన్నారు.

## దుర్గాదేవిగా భక్తులకు అభయం

దరిద్రం లేకుండా సంపదలను, ఐశ్వర్యాన్ని అనుగ్రహిస్తారని భక్తుల విశ్వాసం.

పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఎర్ర పుస్తకం, ఎర్రని దుస్తులతో చిత్రాన్నాన్ని ప్రసాదంగా సమర్పిస్తూ, అమ్మవారిని భక్తులు పెద్ద ఎత్తున నేడు పూజిస్తారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటం తో ఆలయ పాలక మండలి..అధికారులు కీలక సూచనలు చేస్తున్నారు. ప్రతీ ఒక్కరికి దర్శనం జరిగేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. దర్గమ్మను టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు దర్శించుకున్నారు. దేవి శరన్నవరాత్రుల్లో దుర్గాష్టమి రోజున అమ్మవారిని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి 44 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో బంధించారని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్ని కేసులు బనాయించిన కడిగిన ముత్యంలో చంద్రబాబు బయటకు వస్తారని అచ్చెన్నాయుడు చెప్పుకొచ్చారు.

### నేత్రపర్వంగా శ్రీ నూకాంబిక అమ్మవారికి అభిషేకాలు

శ్యాం, విజ్జపు వాసు, శ్రీధరాల మనోజ్ తదితరులు అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిమగౌరి ని చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈవో బండారు ప్రసాద్ ఆలయ మర్యాదలతో సత్కరించారు.దసరా నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాదం కి విరాళాలు ఇచ్చిన దాతలు దొడ్డి వరహా శ్రీనివాసరావు, చిన్ని, దొడ్డి చంద్రశేఖర్, ఉమా, ఎ. సుధీర్, హేమలత దంపతులు సమక్షంలో అన్నసమారాధన ను దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, కొండూరు రవీంద్రనాథ్, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, యనమంద్ర శ్రీనివాసు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనక మహా లక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవములలో భాగముగా 8వ రోజు అనగా తేది 22-10-2023 ఉదయం 9.00 గంలకు శ్రీ దేవి నవరాత్రి మహోత్సవ సంకల్పం, మండపారాధన, కలశస్థాపన, సప్తశతి, మహావిద్యా, శ్రీచక్రనవావరణార్చన పూజలు, మహాలక్ష్మీ హోమం జరిపించారు.

శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారు శ్రీ విజయలక్ష్మీ అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నేటి శాఖాంబరి పూజ దాతలు శ్రీ ఓ.నరేష్ కుమార్, విశాఖపట్నం వారు కాగా శరన్నవరాత్రులు 9 రోజులు శ్రీ అమ్మవారికి అలంకరించుటకు పట్టు చీరలు లక్కీ షాపింగ్ మాల్ మరియు సౌత్ ఇండియా షాపింగ్ మాల్, విశాఖపట్నం వారు సమర్పించినారు.

సోమవారం శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి స్వర్ణకవచ అలంకరణలో గల శ్రీ అమ్మవారికి స్వర్ణపుష్పార్చన (108 బంగారు పుష్పములు) తో నిర్వహించబడును.

ఈ శరన్నవరాత్రి ఉత్సవములలో భాగముగా సోమవారం ఉదయం గం.5.00 ల నుండి గం.6.00 ల వరకు జరుగు పంచామృతాభిషేకము ముగిసిన అనంతరం అప్పటికి దేవాలయములో ఉన్న భక్తులకు దర్శనములు కల్పించి తదుపరి శ్రీ అమ్మవారి అలంకరణ నిమిత్తము సుమారు గం.6.30ని.ల నుండి 9.00 గం.ల వరకు దర్శనములు నిలుపుదల చేయబడును. కావున భక్తులు గమనించ గలరు.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె. శిరీష, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కె. సింహాచలం, ధర్మకర్తలు బి.సత్యరూప వాణి, ఏం.ధనలత, బి.అనురాధ, ఎస్.సతీష్, ఎస్.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యం మరియు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై జగన్ ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, అవినీతి ఆరోపణలు చేసినా ఎవరూ నమ్మరు



రాజకీయ కక్ష సాధింపులో భాగంగా నారా చంద్రబాబు నాయుడుపై జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో పెట్టినందున నారా భువనేశ్వరమ్మను పలకరించారు ఆమె సోదరడు నందమూరి రామకృష్ణ. ఆయనతో పాటు రాజేంద్రప్రసాద్ మరియు సర్పంచ్‌లు, నాయకులు, రాజమండ్రి వెళ్లి తెలుగుదేశం పార్టీకి సంఘీభావం తెలియజేశారు.

ఈ సందర్భంగా బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులో ఇరికించి ఏ తప్పు చేయని చంద్రబాబుని 42 రోజులుగా జైల్లో పెట్టించాడు అన్నారు.

మా నాయకుడు తప్పు చేయలేదు కాబట్టే ఆంధ్ర రాష్ట్ర ప్రజలే కాకుండా, ఇతర రాష్ట్రాల ప్రజలు, నాయకులు కూడా మద్దతు తెలుపుతున్నారు అన్నారు. చంద్రబాబు అంటే రాష్ట్రానికే కాదు, మన దేశానికే బ్రాండ్ అంబాసిడర్. జగన్ ఎన్ని అవినీతి ఆరోపణలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యమే అని స్పష్టం చేశారు.

జగన్ వేసే నాటకాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో వారు వైసీపీ పార్టీని భూస్థాపితం చేస్తారు.

ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఇలాంటి అబద్ధాల కోరు, అవినీతి ముఖ్యమంత్రిని నేను ఎప్పుడూ చూడలేదు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్‌తో పాటు సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మి ముత్యాల రావు, పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఉధ్యక్షులు అనెపు రామక్రిష్ణ నాయుడు, వినోద్‌రాజు, శింగంశెట్టి సుబ్బరామయ్య, ముత్యాల రావు, తూర్పు గోదావరి, పచ్చిమ గోదావరి, నెల్లూరు, గుంటూరు, కర్నూలు జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షులు, లక్ష్మణ రావు, శివ కుమార్, శ్రీనివాస్ యాదవ్, కల్లూరి శ్రీనివాస్, ఎన్.వి.సుబ్బారావు, చిత్తూరు, పచ్చిమ గోదావరి జిల్లాల పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్, కడలి గోపాల్‌రావు, సర్పంచుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి గల్లా తిమ్మోతీ, రాష్ట్ర కార్యదర్శులు చెళు బోయినహెలిన, రామచంద్రుడు మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం మరియు పంచాయితి రాజ్ ఛాంబర్ రాష్ట్ర నాయకులు నెల్లూరు మునేష్, కడప సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రను అవమానించిన మంత్రి పెద్దిరెడ్డిని బర్తరఫ్ చేయాలి : కిమిడి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** "టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శ్రీకాకుళం నుండి కుప్పంకు టీడీపీ కార్యకర్తలు చేపట్టిన సైకిల్ యాత్రపై వైసీపీ సైకోల ప్రవర్తన కలచివేసింది. ఉత్తరాంధ్రను అవమానించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని బర్తరఫ్ చేయాలి. ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కును కాలరాస్తున్నారు. చొక్కాలిప్పించి ఒంటికాలిపై నిల్చోబెట్ట డానికి మనసెలా ఒప్పింది? ఇది మీ రాచరికమా లేక పెత్తందారీ పోకడలా పెద్దిరెడ్డి? ఘటన జరిగి రెండు రోజులైనా సీఎం స్పందించకపోవడం సైకో మనస్త త్వానికి నిదర్శనం. పుంగనూరులో అడుగు పెట్టి మళ్లీ వెళ్తారా అని హెచ్చరిస్తారా? పుంగనూరు ఏమైనా పాకిస్తానా? దేశ సరిహద్దుల్లోనూ లేని ఆంక్షలు పుంగ నూరులో ఉన్నాయి. పుంగనూరు లోనే ఇటువంటి చర్యలకు పాల్పడితే ఇక విశాఖకు సీఎం వస్తే అక్కడి ప్రాంత వాసులకు స్వేచ్ఛ ఉండనిస్తారా? ఉత్తరాంధ్ర సంపద, భూములపైనే వైసీపీ కన్న తప్ప ఈ ప్రాంత ప్రజలపై ఏమాత్రం గౌరవం లేదు. ఘటనపై కనీసం శ్రీకాకుళం జిల్లాకు చెందిన మంత్రులు కూడా స్పందించక పోవడం చూస్తే వారి బానిసత్వం ఏ స్థాయిలో ఉందో అద్దం పడుతోంది. వైసీపీలోని సీఎం సామాజిక వర్గానికి గులాంగిరి చేయడం మానుకోవాలి. ఉత్తరాంధ్ర ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వైసీపీకి ఉనికి లేకుండా చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిస్థితులపై మానవ హక్కుల కమిషన్ కూడా స్పందించాలి" అని కిమిడి కళా వెంకటరావు తన మనోభావాలని మీడియా ముందు వ్యక్తపరిచారు.

## లక్ష్మీదేవి పేటలో ఘనంగా సింహ వాహనంపై శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక లక్ష్మీదేవి పేటలో వెలసిన శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ఈనెల 15 నుంచి అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాప్ శర్మ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు రోజూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వివిధ రకాల అందమైన పుష్పాలతో, బంగారు ఆభరణాలతో దుర్గమ్మను వివిధ రూపాల్లో సర్వాంగ సుందరంగా అలంకరిస్తున్నారు. స్వర్ణ కవచాలంకృత దుర్గా దేవిగా, బాలా త్రిపుర సుందరీ దేవిగా, గాయత్రీ దేవిగా, అన్నపూర్ణా దేవిగా, లలితా త్రిపుర సుందరీ దేవిగా, సరస్వతీ దేవిగా దర్శనమిచ్చి భక్తులకు కనులవిందు చేశారు. శనివారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా అనకాపల్లి వైకాపా పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ లక్ష్మీదేవిపేట విచ్చేసి శ్రీ మహాలక్ష్మీ దేవిని దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు ఆయన్ని సాదరంగా స్వాగతించి అమ్మవారి తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం రత్నాకర్ అక్కడ సింహ వాహనంపై అసీనురాలైన శ్రీ మహాలక్ష్మీ దేవి పల్లకీని మోసి ఊరేగింపును ప్రారంభించారు. ఊరేగింపులో మహిళలు అమ్మవారి ఘటాలతో పాల్గొన్నారు. వేద మంత్రాలతో, మేళ తాళాలతో, పలు సాంస్కృతిక కార్యక్రమాలు భారీగా ఏర్పాటు చేయడంతో అక్కడంతా కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గొర్లి రాము, కార్యదర్శి యేపూరి రమేష్, ఉత్సవ కమిటీ చైర్మన్ జోగి రాజు, దొడ్డి రాము, కొణతాల వాసు, బర్నికాన శ్రీను, అడ్డ ప్రసాద్, రేభక ఇంద్ర కుమార్, శ్రీ కనక దుర్గమ్మ ప్రార్థన సొసైటీ సభ్యులు, భవాని భక్తులు, లక్ష్మీదేవిపేట గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా చండీయాగం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం దిబ్బ వీధిలో ప్రముఖ శిల్పకళాకారుడు విల్లూరి పరమేశ్వరరావు దసరా మహోత్సవాల సందర్భంగా చండీయాగాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య యాగం ఘనంగా జరిగింది. యాగాన్ని తిలకిం చేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భవానీ భక్తులు తరలివచ్చి దుర్గామాతకు పూజలు చేశారు.



## 2వ వార్డులో 'బాబుతో నేను'

చంద్రబాబు అక్రమ అరెస్ట్ కి నిరసనగా నమ్మివాని పేట గ్రామంలో 2వ వార్డు కార్పొరేటర్ మరియు కౌన్సిల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్నికుమారిలక్ష్మి ఆధ్వర్యంలో "బాబుతో మేము" కార్యక్రమం దేవీ నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేయబడిన అమ్మవారిని దర్శించుకొని, నిర్వహించడం జరిగింది. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టను వివరిస్తూ వారి మొబైల్ నుండి మిస్డ్ కాల్స్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు అక్రమ అరెస్టను ఖండిస్తూ నినాదాలు చేసారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, చోడిపిల్లి సాయి జై శంకర్ గారు,బర్ల సూర్యనారాయణ, బర్ల రాయల్, నమ్మి శ్రీరామ్, ముగడ సురేష్, చిల్ల ఎర్రయ్య రెడ్డి, చిల్ల అప్పలరెడ్డి సార్, సరగడ గోపిరెడ్డి, జీరు సత్యం, ఊళ్ళ దుర్గారావు, జగన్నాధ గణేష్ రెడ్డి, జోగ సన్యాసి రావు, రిక్క సత్యవతి మరియు స్థానిక తెలుగుదేశం కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# శ్రామిక మహిళలకు కూర్చునే హక్కు!

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో పండుగ సీజన్ మొదలైంది. అక్టోబర్‌లో దసరాతో మొదలై నవంబర్‌లో దీపావళి, డిసెంబర్‌లో క్రిస్మస్, జనవరిలో సంక్రాంతితో ముగుస్తుంది. ఈ నాలుగు నెలలు ఆఫర్లతో, డిస్కౌంట్లతో మోత మోగించేస్తున్నారు. భారీ షాపింగ్ మాల్స్‌లో వ్యాపారాలు జోరుగా సాగిపోతున్న కాలమిది. ధమాకా ఆఫర్లతో, చిరునవ్వుతో కస్టమర్లకు వంగి, వంగి నమస్కారాలు చేస్తూ, ఆహ్వానాలు పలికే శ్రామిక మహిళలు మనకు కనిపిస్తుంటారు. ఆ రంగు, రంగుల దీపకాంతుల వెనుక, ఆ నవ్వుల వెనుక ఎంతటి విషాదం ఉందో తెలిస్తే మనసున్న వారెవరికైనా హృదయాలు బరువెక్కక మానవు. ఊరంతా పండుగే, దేశమంతా పండుగల సంబరాలే కానీ ఆ మాల్స్‌లో పని చేసే సగటు మహిళలు, పండుగ రోజుల్లో కుటుంబంతో కలిసి భోంచేసి ఏళ్లయిందని చమర్చిన కళ్లతో వివరిస్తారు. పండుగలన్నవి మరచిపోయామని వారు వివరిస్తారు.

**ఎవరు వీరు? వీరి కష్టమేంటి!?**

తోడేళ్లలాగా తనిఖీ చేసే సూపర్‌వైజర్లు, యాజమాన్యపు సిబ్బంది నిఘా మధ్య కుక్కిన పేనుల్లా పనులు చేసుకుపోయే శ్రామిక మహిళల్ని షాపింగ్ మాల్స్, బట్టల షాపులు, పెద్ద పెద్ద సూపర్ మార్కెట్లలో చూస్తుంటాం. ఈ మహిళలు ఎప్పుడు మనం షాపింగ్‌కు వెళ్లినా నిలబడుకునే కనిపిస్తారు. పక్కన కనీసం కూర్చోవడానికి స్టూలుకానీ, కుర్చీ కానీ కనపడదు. ఇవేవీ మనకు పట్టదు. ఉదయం 9 గంటలకు డ్యూటీకి వచ్చింది మొదలు రాత్రి 9 గంటలకు డ్యూటీ దిగేంత వరకు సుమారు 12 గంటల పాటు కంటిన్యూగా నిలబడే ఉండాల్సిన ఉద్యోగం వారిది. ఇప్పటికైనా అర్థం అయిందా? వారి కష్టం ఏమిటో?

మహిళలు షాపింగ్‌మాల్స్‌లో కూర్చునే హక్కును కల్పిస్తూ దేశంలో మొట్టమొదటిసారిగా కేరళ రాష్ట్ర ప్రభుత్వం చట్టం తెచ్చింది. ఆ తరువాత తమిళనాడు ప్రభుత్వం కూర్చునే హక్కును కల్పిస్తూ చట్టం చేసింది. కేరళ చట్టంలో ప్రతి కార్మికునికి వారానికి ఒకరోజు సెలవు దినంగా ఇవ్వాలని, మహిళా కార్మికులను రాత్రి 9 నుంచి ఉదయం 6 గంటల వరకు పని చేయించరాదని పేర్కొన్నది. తప్పనిసరి పరిస్థితులు ఎదురైనప్పుడు ఐదుగురు కార్మికులు ఓ గ్రూపుగా ఉండాలి. అందులో ఇద్దరు మహిళలు ఉండాలి. వారికి తగిన రక్షణ కల్పించాలి. ఇంటి వరకూ రవాణా సౌకర్యం కల్పించాలని చెప్పబడింది. షాపుల్లో నిలబడి పని చేసే వారికి వారి పని ప్రదేశాలలో కూర్చోవటానికి సౌకర్యం కల్పించాలని స్పష్టంగా చట్టంలో వివరించబడింది. మన రెండు తెలుగు రాష్ట్రాలలో ఇది హక్కుగా, చట్టంగా లేకపోవడం విచారకరం. తక్షణం ఈ సమస్యపై రెండు ప్రభుత్వాలు చట్టం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

మారుతున్న జీవన సరళి, నూతన ఆర్థిక విధానాల ప్రభావం, ప్రజల్లో పెరుగుతున్న వినియోగదారీ తత్వం కారణంగా పెద్ద నగరాలకు పరిమితమైన షాపింగ్‌మాల్స్ చిన్న పట్టణాలకు సైతం వ్యాపిస్తున్నాయి. ఈ రంగంలో చదువుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నది. గ్రామీణ ప్రాంతాల నుంచి వలస వచ్చి ఈ పనులలో అత్యధికులు చేరుతున్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో రిలయన్స్, డీ-మార్ట్, సిటీమార్ట్, బిగ్ బజార్, బ్రాండ్ ఫ్యాక్టరీ, శుభమస్తు, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ఎంజిఆర్, పసుపర్తి, చందనా బ్రదర్స్, చందన రమేష్, అపూర్వ, కళానికేతన్, కంచి పెరుమాళ్ సిల్క్స్, సిఎంఆర్ వంటి షాపింగ్ మాల్స్‌తో పాటు పలు జ్యూవెలరీ మార్టులున్నాయి. వందల సంఖ్యలో మాల్స్, పెద్ద సంఖ్యలో ఇతర సంస్థలు పోటీ పడి ముందుకు వస్తున్నాయి. వేల నుంచి లక్షల సంఖ్యలో శ్రామికులు వీటిలో ఉపాధికై పని చేస్తున్నారు. వీరికి కార్మిక చట్టాలు అమలు కావడం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలు ఇవ్వటం లేదు. గంటలకొద్దీ నిలబడటం వల్ల ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి. అత్యధిక చోట్ల మహిళలకు కూర్చునే సౌకర్యం లేదు. కస్టమర్లు లేనప్పుడు కూడా కూర్చునేందుకు లేదు. తిరుపతి నగరంలో సిఐటియు కార్యకర్తల పరిశీలనలో దిగ్భ్రాంతికరమైన వాస్తవాలు వెల్లడయ్యాయి. ఈ మహిళలకు నిలబడి ఉండటం కారణంగా మూత్రాశయ వ్యాధులు, కాళ్లపై వెరికోస్ వెయిన్స్ (నరాలు ఉబ్బటం) వ్యాధి, వెన్నుపూస, నడుమునొప్పి వంటి సమస్యలు చిన్న వయసులోనే వస్తున్నాయి.

శుభమస్తు షాపింగ్ మాల్స్‌లో 10 నిమిషాలు మాత్రమే వాష్‌రూమ్‌కు వెళ్లాలనే నిబంధన ఉంది. బాత్‌రూమ్‌కు వెళ్లిన ప్రతిసారి బయోమెట్రిక్‌లో నమోదు చేయాలి. చందనలో కస్టమర్లు లిఫ్ట్‌లో వస్తారు. కార్మికులు లిఫ్ట్ ఎక్కడానికి వీలు లేదు. ఎన్ని సార్లయినా, ఎన్ని అంతస్తులైనా మెట్లపై నడవాల్సిందే. పీరియడ్స్ సమయంలో మహిళల బాధ వర్ణనాతీతంగా ఉంటుంది. కార్మికులకు భోజనాలు చేయడానికి సౌకర్యాలు లేవు. టాప్‌ఫ్లోర్‌లో వాష్‌రూముల దగ్గర భోజనాలు చేస్తుంటారు. వంటరి మహిళలు, పెళ్లికానివారు, ఇంటిని పట్టించుకోని భర్తలున్న మహిళలు అనివార్యమై కుటుంబ భారాన్ని మోస్తున్నట్టుగా ఈ సర్వేలో వెల్లడైంది. పిల్లల రక్షణ, వారి భవిష్యత్తుపై వీరికి తీవ్ర ఆందోళన ఉంది. కుటుంబానికి సమయం ఇవ్వలేక పోతున్నామన్న బాధ వీరిలో కనిపిస్తుంది. ఇక ఒంటరి మహిళల బాధ చెప్పనలవి కాదు. పిల్లలు ఎలా పెరుగుతున్నారో పరిశీలన చేసే అవకాశం తమకు లేదని వాపోతున్నారు.

మహిళలకు, పురుషులకు వేతన వ్యత్యాసం ఉంది. ఎన్నేళ్లయినా ఒకే రకమైన పనులు చేయాలి. దీంతో మనుషులు యాంత్రికంగా తయారవుతున్నారు. ప్రమోషన్లు లేవు. వర్కర్లతోపాటు ఈ రంగంలో హెల్పర్లు పని చేస్తున్నారు. వీరికున్న సమస్యలు వర్కర్ల కంటే ఎక్కువగా ఉన్నాయి. పని ఎక్కువ, వేతనం తక్కువ. కొనుగోలుదార్లు చూసిన బట్టలు, వస్తువులను సర్దటమే వీరి ప్రధాన పని. రూ.6 వేల నుంచి 14 వేల వరకు వేతనాలు చెల్లిస్తున్నారు. పెద్ద మాల్స్‌లో కనీస వేతనం, ఇఎస్ఐ, పిఎఫ్‌లు అమలు చేస్తున్నా పని గంటలు చట్ట ప్రకారం అమలు చేయటం లేదు. కార్మికులకు ప్రోత్సాహకాలు, బోనస్ పేరుతో పోటీ పెంచుతున్నారు. ఒక్కో అంతస్తులో ప్రతి రోజూ 'మంచి ఉద్యోగి' పేరిట ఎంపిక చేస్తారు. ఇందుకోసం అమ్మకాలు పెంచాలంటూ విపరీత మైన టార్చర్ ఉంటుంది. తెలుగు రాష్ట్రాలలో ఎక్కడా 8 గంటల పని విధానం అమలు కావటం లేదు. 10 నుంచి 12 గంటలపాటు కనీసంగా వీరు పని చేయాల్సి వస్తున్నది. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు రోజులో రాక పోకలు కలుపుకుంటే 14 నుంచి 16 గంటలు ఈ పనిలో ఉండాల్సి వస్తున్నది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సెలవులు అమలు కావటం లేదు. ఒక్కరోజు సెలవు తీసుకుంటే రెండు రోజుల వేతనాన్ని కత్తిరిస్తున్నారు.

కేరళ, తమిళనాడు తరువాత దేశంలో ఎక్కడా ఇది చట్టంగా రూపుదాల్చలేదు. మహిళోద్ధారకులు గా తమను తాము కీర్తించుకునే జగన్, కేసిఆర్‌లకు ఈ సమస్య పట్టడంలేదు. విజయవాడ, విశాఖ, తిరుపతి, రాజమండ్రి, కాకినాడ లాంటి నగరాలలో వీరి సంఖ్య వేలల్లో ఉంటుంది. ఒక్కో ప్రాంగణంలో వేయి నుంచి రెండు వేల మంది పని చేస్తున్న సంస్థలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో లక్షల సంఖ్య లో శ్రామిక మహిళలు పని చేస్తున్న ఇంత పెద్ద వ్యవస్థలో చట్టాలు అమలవుతున్నాయా? లేదా? అన్న ప్రాథమిక పరిశీలన కూడా ప్రభుత్వాలు చేయకపోవటాన్ని ఓ నేరంగా భావించాలి. ఓ రకంగా చెప్పాలంటే ఇందులో పని చేస్తున్న మహిళల కనీస హక్కులు హరించబడుతున్నాయి.

పని ప్రదేశంలో లైంగిక వేధింపుల సమస్య కూడా తీవ్రమైన అంశంగా ఉంది. 2013 లైంగిక వేధింపుల నిరోధక చట్టం అనుసరించి మాల్స్‌లో ఎక్కడా అంతర్గత కమిటీలు లేవన్న వాస్తవం ఈ పరిశీలనలో వెల్లడైంది. తక్షణం ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రభుత్వాలు ఎన్నికల తరుణంలోనైనా వీరి సమస్యలకు పరిష్కారాన్ని చూపించాల్సిన బాధ్యత ఉంది.



# శతకం పట్టు కనకదుర్గమ్మ ఆలయంలో 7000 మంది ముత్తైదువులకు వాయినాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శతకంపట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా ఉత్సవాలులో భాగంగా ఆదివారం అమ్మవారు భక్తులకు దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు అత్యంత ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ శాశ్వత విరాళదాతలు. కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి, మళ్ల జగ్గప్పారావు మోహిని దేవి దంపతులు ఆర్థిక సహకారంతో 7000 మంది ముత్తైదువులకు వాయినాలు (అమ్మవారి పసుపు కుంకుమ, గాజులు, జాకెట్ ముక్క, ప్రసాదం) ఆలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి గవరపాలెం ప్రాంతం నుండి పెద్ద సంఖ్యలో ముత్తైదువులు ఆలయానికి తరలిరావడంతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. మరోవైపు భవానీలకు మాజీ ఎమ్మెల్యే పీలా సత్యనారాయణ ఆర్థిక సాయంతో ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమానికి పెద్ద ఎత్తున భవానీలు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయం వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ నిర్వహకులు కాండ్రేగుల నాయుడు, చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, శ్రీ నూకంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, పొలిమేర శ్రీను, బుద్ధ సంతోష్, ఆళ్ల మధు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610, 7981904385





# 12 వ వార్డులో మహా అన్నదానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 12వ వార్డు పెదగదిలి ఈశ్వర దేవినగర్‌లో అభిరామ్ గురుభవాని వారి అధ్వర్యంలో జరుగుచున్న శ్రీ శ్రీ శ్రీ దేవీ నవరాత్రులు మహోత్సవంలో భాగంగా ఈ రోజు మహా అన్న సంతర్పణలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు ఇన్‌ఛార్జి ఒమ్మి అప్పలరాజు, వార్డు అధ్యక్షుడు గాడి సత్యం, వానపల్లి గణేష్, మజ్జి నాగరాజు, సంపింగి నూకరాజు, జగదీష్, స్థానిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రేపు గవరపాలెం కనకదుర్గమ్మ తిరుగురథోత్సవ సంబరం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లిలో ప్రసిద్ధి చెందిన గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దసరా రోజు మంగళవారం అమ్మవారి తిరుగు రథోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్టు ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ నిర్వహకులు కాండ్రేగుల నాయుడు తెలిపారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నుండి ప్రారంభమయ్యే ఈ తిరుగు రథోత్సవంలో వైసిపి నేత దాడి జైవీర్ విరాళంగా అందజేసిన నవదుర్గలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి అని తెలిపారు. బహుభాషా చిత్రాల ప్రముఖ నటుడు, సామాజికవేత్త సోను సూద్ రథయాత్రను ప్రారంభిస్తారు. రథోత్సవములో భవ్య శ్రీ డెవలపర్స్ యాజమాన్యం స్టాప్ పర్యవేక్షణలో ఉత్తర ప్రదేశ్ వారణాసి కి చెందిన అఘోరాలు, పోలే వారి బ్యాండ్, ఒరిస్సా రాష్ట్రం వారి డబుల్ బలంగిరి బాజా, కేరళ రాష్ట్రానికి చెందిన సీతాకోక చిలుకలు ఒరిస్సా జై గంటలు తెలంగాణకు చెందిన పొట్టి పోతురాజులు, ఏలేశ్వరం వారి గుర్రాల డాన్స్ రామచంద్రపురం అమ్మవారి బొమ్మలు విశాఖ జిల్లా దాండియా విశాఖపట్టణం కోబ్రా ఏలూరు వారి బేతాళ సెట్ తదితర భారీ కళారూపాలు చోటు చేసుకుంటాయి. అంతేగాక దసరా మహోత్సవాల సందర్భంగా గవరపాలెం పరమేశ్వరి పార్కు వద్ద రాజా ఈవెంట్స్ వారి ధమాకా డాన్స్ షో, భీశెట్టి అప్పారావు కళ్యాణ మండపం వద్ద మళ్ళ జగ్గ అప్పారావు సారధ్యంలో దాడి వారి వీధి వద్ద సూపర్ ఫాస్ట్ డాన్స్, కాండ్రేగుల నారాయణరావు ఇంటి వద్ద రేలారే రేలా, రింగ్ రోడ్డు జంక్షన్ వద్ద డాన్స్ బేబీ డాన్స్, కొణతాల శివరామయ్య ఇంటివద్ద రియాలిటీ డాన్స్ షో, దాడి బాగలింగం నాయుడు విగ్రహం వద్ద అమిగోస్ డాన్స్ అండ్ డాన్స్, చిన్న రామ గుడి వద్ద డ్యాన్స్ హంగామా, కొణతాల మనోహర్ రవు నాయుడు విగ్రహం వద్ద సన్నపేట వారిచే అల్లూరి సీతారామరాజు బుర్రకథ, పార్కు గోడ దక్షిణం వైపు డ్యాన్స్ టూ నైట్, నాయుడు గారి వీధిలో గీతాంజలి సినీ ఆర్కెస్ట్రా మరియు అన్నమయ్య సంకీర్తన తదితర భారీ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు ప్రజలను కోరారు.

# యంగ్ మెన్స్ అసోసియేషన్ అధ్వర్యంలో భారీ అన్న సమారాధన



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో యంగ్ మెన్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చుక్క రామునాయుడు అధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దుర్గదేవి నవరాత్రుల మహోత్సవం సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన అన్నసమరాధన కార్యక్రమాన్ని రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు , సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ అన్న సమారాధనలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వై.సి.పి నాయకులు కావలి రాజు, కావలి వాసు, పోతల అప్పలనాయుడు, గండి ఈశ్వరరావు, రోంగలి అప్పలనాయుడు, గండి లోకేష్, నారాయణ రావు, సిద్ధాంతి దేవుడు, పైల పైడం నాయుడు, పైల అప్పారావు, ఉత్సవ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్ ల పంపిణీ





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక కొణతాల సుబ్రహ్మణ్యం ఏసీ కల్యాణమండపం నందు శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులకు స్కాలర్షిప్‌లు, అందజేయడంతో పాటు అభినందన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆర్థికంగా సహాయం అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్న గౌరీ సేవా సంఘం వారిని సభ ముఖంగా అభినందించడం జరిగింది.

అనంతరం ఎంపీ దంపతుల చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్ షిప్ పంపిణీ మరియు విద్యార్థిని విద్యార్థులను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొణతాల రాజేంద్ర ప్రసాద్, గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రమణాజీ, మళ్ల సాంబశివరావు, డాక్టర్ కెపి వి. సుబ్ర హ్మణ్యం, లావణ్య, బొడ్డేడ రాము, విద్యార్థిని విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# విశాఖ అభివృద్ధిలో జర్నలిస్టుల సహకారం మరువలేనిది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ అభివృద్ధిలో జర్నలిస్టులు పాత్ర ప్రశంసనీయమని వారి సహకారంతో మరింత ప్రగతి కోసం కృషి చేద్దామని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు పిలుపునిచ్చారు. ఆదివారం ఇక్కడ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ,ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ లు సంయుక్తంగా దసరా సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజ రైన జీవిఎల్ మాట్లాడుతూ సమాజం కోసం నిరంతరం పాటుపడే జర్నలిస్ట్ లు అంటే తనకు ఎంతో మక్కువ అన్నారు. నిరంతరము బిజీ గా గడిపే జర్నలిస్ట్ లు కుటుంబాలతో దసరా వేడుకలు లు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. విశాఖ అభివృద్ధికి కేంద్రం సహకారంతో నిరంతరం కృషి చేస్తానన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ ప్రగతి పథంలో జర్నలిస్టులు కూడా కీలకపాత్ర పోషిం చారని కొనియాడారు. విజయదశమి పర్వదినం అంటే చెడు పై మంచి సాధించే విజయమని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వీసీ ఆకాం క్షించారు. దేశంలోనే విశాఖ అన్ని రం గాల్లో అగ్రగామిగా నిలిచింది అన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా విజయదశమి పర్వదినాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నా మన్నారు. ఈ ఏడాది కూడా వినాయక చవితి, దసరా వేడుకలు వైభవంగా జరిపామ న్నారు. జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ముం దుకు సాగాలని ఆయన ఆకాంక్షిం చారు. పాత్రికేయుల సంక్షేమానికి నిరంతరము కృషి చేస్తానన్నారు.

నగర అధ్యక్షులు పి నారాయణ మాట్లాడుతూ అందరి సహకారంతోనే తాము పలు జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్లు వంటి అనేక సమస్యలు పరిష్కారానికి జాతీయ, రాష్ట్ర స్థాయి లో పాటు పడుతున్నట్లు చెప్పారు.. దసరా సందర్భంగా మౌనిక అద్వర్యము లో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్య క్రమాలు విశేషము గా అలరించాయి.. ఈ కార్య క్రమం లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి. శ్రీనివాసరావు, కార్య దర్శి బి.అనూరాధ, రాష్ట ఉపాధ్యక్షులు బి. ఈశ్వర రావు, బ్రాడ్ కాస్ట్ అద్యక్షులు ఇరోతి ఈశ్వర రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు డి. రవి కుమార్, ఎ. సాంబ శివరావు, ఉపాధ్యక్షులు మధు, యర్రపోతు రామకృష్ణ, పితాని ప్రసాద్, బి.శివ ప్రసాద్, రామ కృష్ణ,కోశాధికారి సీతా రామ మూర్తి తదితరులు పాల్గొన్నారు

# పండుగ వేళ ఉల్లి ధర మంట



పండుగ వేళ ఉల్లి ధరలు మండుతున్నాయి. కొద్ది రోజులుగా ఓపెన్ మార్కెట్ లో ఉల్లి ధర అనూహ్యంగా పెరుగుతోంది. నిన్నమొన్నటి వరకూ టమాటాలు సామాన్యులకు చుక్కలు చూపించాయి. కొన్ని రాష్ట్రాల్లో కిలో రూ.250 వరకూ చేరింది. ఈ ఏడాది మార్చిలో కిలో ఉల్లి రూ.15 ఉండగా ప్రస్తుతం ఆ ధర మూడింతలయ్యింది. రానున్న రోజుల్లో దీని ధర మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉల్లి ధర మరోసారి ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది.

అందరూ దసరా పండుగ జరుపుకుటున్నారు. ఈ సమయంలో నిత్యావసర వస్తువుల ధరలతో పాటు కూరగాయల ధరలు కూడా మండిపోతున్నాయి. వీటి ధరలు సామాన్య జనానికి భారంగా మారుతోంది. ముఖ్యంగా ఉల్లి ధరలు మండిపోతున్నాయి. కిలో రూ.30 నుంచి రూ.35 వరకు విక్రయించిన ఉల్లి ప్రస్తుతం రూ.45 దాటింది.

ఆంధ్రప్రదేశ్‌లో కిలో ఉల్లి ధర రూ.50కి పెరిగింది. అంటే దాని ధర కిలోకు రూ.20 పెరిగింది. రానున్న రోజుల్లో దీని ధర మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ఈసారి రుతు పవనాల రాక ఆలస్యమైందని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉల్లి పంటపైనా ప్రభావం పడింది. విశాఖపట్నంలో కిలో ఉల్లిని రూ.50కి విక్రయిస్తుండగా, రైతు బజార్‌లో కిలో ఉల్లి ధర రూ.40గా ఉంది.

కర్ణాటకలోని రానుల్, బళ్లారి నుండి ఆంధ్రప్రదేశ్ అంతటా ఉల్లిపాయలు సరఫరా కొనసాగుతుంది. ఈ రెండు ప్రాంతాల నుంచి కూడా అవసరానికి మించి ఉల్లి సరఫరా జరుగుతోంది. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో ఉల్లికి భారీ కొరత ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లో ఇక్కడి వ్యాపారులు మహారాష్ట్ర నుంచి ఉల్లిని కొనుగోలు చేస్తున్నారు. ధరల పెరుగుదలతో ఉల్లి ధరలు పెరుగుతున్నాయి.

ఈ విధంగా ఆంధ్రప్రదేశ్‌కు రోజుకు 600 టన్నుల ఉల్లి వస్తుంది. ఈసారి వర్షాలు ఆలస్యం కావడంతో ఉల్లి సాగు కూడా దాదాపు 120 రోజులు ఆలస్యమైంది. నవంబరు మొదటి వారం నుంచి కొత్త ఉల్లి మార్కెట్‌లోకి వస్తుందని వ్యాపారులు చెబుతున్నారు. దీని తర్వాత ఉల్లి ధరలో కొంత తగ్గుదల ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో దీపావళి వరకు ఉల్లి ధరలు తగ్గే అవకాశం లేదని తెలుస్తోంది.


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676